# ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 85 | శుక్రవారం 28, నవంబర్ 2025 | పేజీలు: 08 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com





## హిల్ట్ పాలసీపై అసత్య ప్రచారాలు

హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి కాపాడాలన్నదే మా లక్ష్యం
లేదంటే భాగ్యనగరం మరో ఢిల్లీలా మారకతప్పదు
విపక్షాలు ప్రతి నిర్ణయాన్ని తప్పు పడుతున్నాయి
విద్యుత్ పాలసీలపైకూడా తప్పుడు ప్రచారాలు ఎందుకు
విపక్షాలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## కేసీఆర్ ఓఎస్డీని విచారించిన సిట్




ఫోన్ ట్యాపింగ్ కేసులో వేగం పెంచిన సిట్ అధికారులు
మాజీ ఓఎస్డీ రాజశేఖర్ రెడ్డిని విచారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం
జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో రెండు గంటల పాటు కొనసాగిన విచారణ
కొత్త సీపీ సజ్జనార్ ఆదేశాలతో దర్యాప్తును ముమ్మరం చేసిన పోలీసులు
కీలక నిందితుడి రిమాండ్ రిపోర్టు ఆధారంగా మరికొందరిని ప్రశ్నించే అవకాశం

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు మళ్లీ వేగం పుంజుకుంది. ఈ కేసు విచారణలో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గురువారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడిగా (ఓఎస్డీ) పనిచేసిన రాజశేఖర్ రెడ్డిని ప్రశ్నించింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ విచారణలో అధికారులు కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన ..మిగతా 3లో



## సీఎం కాదు.. రియల్ ఎస్టేట్ బ్రోకర్

ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి విఫలం
రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా పనిచేస్తున్నాడు
హిల్ట్ పాలసీ పేరుతో మరో భారీ కుంభకోణం
మూసీ భూములు, రీజనల్ రింగ్ రోడ్డు, హెచ్‌సీయూ భూములపై కన్ను
ఇప్పుడు పారిశ్రామిక భూములను దోచుకోవడంపై ఫోకస్
తక్కువ ధరకే అనుమతులు
ఇష్టారాజ్యంగా రియల్ దందా చేస్తున్నారు
సీఎంపై మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రిలా కాకుండా కేవలం రియల్ ఎస్టేట్ ఏజెంట్‌లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు ..మిగతా 2లో

### అసలు యుద్ధం 2028లో ఉంటుంది..

రాజకీయాల్లో గెలుపోటములు సహజం
మళ్లీ గెలుస్తాం...కేసీఆర్‌ను సీఎంను చేస్తాం
తెలంగాణ భవన్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
02

## పవన్ కల్యాణ్‌వి తెలివితక్కువ మాటలు

కోనసీమకు తెలంగాణ నేతల దిష్టి తగిలిందన్న పవన్ కల్యాణ్
పవన్‌వి తెలివితక్కువ మాటలంటూ జగదీష్ రెడ్డి కౌంటర్
మా దిష్టి కాదు, ఏపీ వాళ్ల దిష్టే హైదరాబాద్‌కు తగిలిందన్న జగదీశ్
మెదడు వాడకుండా మాట్లాడేవాళ్లు డిప్యూటీ సీఎంలయ్యారంటూ విమర్శ
రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ దుమారం రేపిన 'దిష్టి' వ్యాఖ్యలు






## కాళోజీ యూనివర్సిటీ అవినీతిపై చర్యలు తీసుకోవాలి

వైస్ ఛాన్సలర్ పాత్రపై అనుమానం ఉన్నది
ఆయన వెనుక ఎవరున్నారు?
మాజీ మంత్రి హరీశ్ రావు
రాష్ట్ర గవర్నర్‌కు, ఎన్ఎంసీ చైర్మన్‌కు లేఖ

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
కాళోజీ యూనివర్సిటీ కేంద్రంగా జరుగుతున్న అవినీతి బాగోతంపై వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు కోరారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఎన్ఎంసీ చైర్మన్ అభిజాత్ సేఠ్‌కు లేఖ రాశారు. ప్రతిష్టాత్మకమైన కాళోజీ నారాయణ రావు ఆరోగ్య విశ్వవిద్యాలయం, కాంగ్రెస్ పాలనలో అవినీతి, ..మిగతా 3లో

## గ్రూప్ 2 ర్యాంకర్లకు హైకోర్టులో భారీ ఊరట

సింగిల్ బెంచ్ తీర్పును సస్పెండ్ చేసిన డివిజన్ బెంచ్
500 మందికి లభించిన ఊరట
టీజీపీఎస్సీకి హైకోర్టు కీలక ఆదేశాలు







## ప్రపంచానికే ఆదర్శం మన యువత

వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది
భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని
అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు
1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్

## బీఆర్ఎస్, బీజేపీలు బీసీ ద్రోహులు

బీసీ రిజర్వేషన్ కి కట్టుబడి ఉన్నాం ..
కొన్ని పార్టీలు బీసీ ల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నాయి..
ప్రభుత్వంగా మేం చేయాల్సిన పనుల్ని చేశాం..
కోర్టులో రిజర్వేషన్ కొట్టేస్తే నవ్వుకుంటున్నారు..




## ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదు

చొరబాటుదారులు ఆధార్ కార్డులు తీసుకుంటున్నారు
దీనిపై కేంద్రం, పోలీసులు దృష్టి సారించాలి
సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు
ఓటర్ల జాబితా సవరణ పిటిషన్లపై స్పందించిన కోర్టు




## ఢిల్లీలో ఈగల్ ఆపరేషన్

20 ప్రాంతాల్లో ఒకేసారి తనిఖీలు
50 మంది నైజీరియన్ల అరెస్ట్
ఆపరేషన్‌లో పాల్గొన్న 124 మంది




## కేటీఆర్ అహంకారం తగ్గించుకోవాలి

కేటీఆర్ మాదిరిగా అయ్యా అండ చూసుకొని రాజకీయాలు చేయట్లేదు
కేసీఆర్ అనంతరం బీఆర్ఎస్ ముక్కలు కావడం ఖాయం
కడియం శ్రీహరికి కుటుంబ రాజకీయాలు లేవు
పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్ లేదు
సమయం చూసి హరీష్ రావు ఆయన దారి చూసుకుంటారు
స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫైర్ అయ్యారు. వరంగల్ పర్యటన సందర్భంగా కేటీఆర్ తనపై చేసిన వ్యాఖ్యలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కడియం శ్రీహరి దమ్మున్న నాయకుడు. కేటీఆర్ ..మిగతా 2లో

## అసలు యుద్ధం 2028లో ఉంటుంది..

- రాజకీయాల్లో గెలుపోటములు సహజం
- మళ్లీ గెలుస్తాం...కెసిఆర్‌ను సిఎంను చేస్తాం
- తెలంగాణ భవన్‌లో వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్, (ప్రజాస్వరం):



రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కల్వకుర్తిలో ఎన్టీఆర్ కూడా ఓడిపోయారని ఆయన గుర్తుచేశారు. అసలు యుద్ధం 2028లో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల సమక్షంలో బయటపెడుదామని పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బానిసత్వం లేని ఒకే ఒక్క పార్టీ గులాబీ పార్టీ అని తెలిపారు.
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 లక్షల ఎకరాలకు కేసీఆర్ సాగునీరు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి 660 మీటర్ల ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులను కేసీఆర్ చేపట్టారని అన్నారు. గౌరవెల్లి సుకట్టు రిజర్వాయర్లను 90 శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. ఒక పంపును కూడా కేసీఆర్ ప్రారంభించారని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు.
కరెంట్ కష్టాలతో ఎంతమంది చనిపోయారో మీకంతా తెలుసని కేటీఆర్ గుర్తుచేశారు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఇచ్చినా.. ఆరు గంటలే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో దొంగలు కొట్టే సమయంలో కరెంటు ఇచ్చేవారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు రాలేదని రేవంత్ రెడ్డే చెప్పాడని అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ, సాగునీరు తెచ్చుకున్నామని తెలిపారు. రైతుకు పెట్టుబడి రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు.
మన పార్టీ నాయకుల అనైక్యతతోనే ఓడిపోయామని కేటీఆర్ అన్నారు. మనం చేసిన పనులు సరిగ్గా చెప్పుకోలేదని తెలిపారు. సోషల్‌మీడియాలో చెప్పిన అబద్ధాలను ప్రజలు నమ్మారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93వేల కోట్ల ఖర్చు అయ్యిందని.. కానీ రాహుల్ గాంధీ వచ్చి రూ.లక్ష కోట్ల కుంభకోణం అంటే ప్రజలు నమ్మారని అన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీల గారడిలో పడి మోసపోయారని తెలిపారు. కల్వకుర్తిలో ఆస్పత్రి లేదని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతున్నాడని.. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ బాధ్యుడా అని నిలదీశారు.
420 హామీలను కాంగ్రెస్ నాయకులు తుంగలో తొక్కారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పుడు ఏం చేశావని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తే ఫ్రీ బస్సు అంటున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ అంటూ పురుషులకు డబుల్ రేట్లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టేసరికి కేసీఆర్ గుర్తుకొచ్చిందు అని కేటీఆర్ అన్నారు. ఏ ఊళ్లో అయినా పది మంది గుమిగూడితే.. తొందరగా కేసీఆర్‌ను తెచ్చుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు.

## కేటీఆర్ అహంకారం తగ్గించుకోవాలి

మొదటిపేజీ తరువాయి

మాదిరిగా అయ్యా అండ చూసుకొని రాజకీయాలు చేయట్లేదని విమర్శించారు. కేసీఆర్ లేకపోతే నిన్ను అడిగే వారెవరు? కేసీఆర్ లేకపోతే నీ ఐడెంటి ఎక్కడిది? కేటీఆర్ ను ప్రశ్నించారు.
కడియం శ్రీహరికి కుటుంబ రాజకీయాలు లేవు. స్వతహాగా ఎదిగి వచ్చిన నాయకుడని అన్నారు. విలువలు, నీతి గురించి నువ్వు మాట్లాడుతున్నావా.. గత పదేళ్లలో ఇతర పార్టీలు ఎమ్మెల్యేలను మీ పార్టీలో చేర్చుకొని మంత్రి పదవులు ఇచ్చినప్పుడు ఏమైపోయినవి ఈ విలువలు అని ప్రశ్నించారు. ఆ రోజు ఏం పీకుతున్నావ్. కేసీఆర్ తప్పు అని అప్పుడు ఎందుకు చెప్పలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయిలంకులపై మాట్లాడే నైతిక హక్కు నీకు లేదన్నారు.
కేటీఆర్ నాయకత్వం పై సందేహాలు ఉన్నాయని అతడి దగ్గర పనిచేయలేకనే కవిత బీఆర్ఎస్ నుంచి బయటకు వెళ్లిందన్నారు. కేటీఆర్ అంటేనే ఐరన్ లెగ్ అని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అతని నాయకత్వంలో పని చేయలేకపోతున్నారని ఆరోపించారు. కేసీఆర్ కోసమే హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నాడు. సమయం చూసి హరీష్ రావు కూడా ఆయన దారి ఆయన చూసుకుంటాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీకి కేటీఆర్ నాయకత్వం పనికిరాదని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు తెలుసన్నారు. ఇకనైనా అహంకారం, బలుపుతో మాట్లాడటం మానేయాలి. పెద్ద నాయకుడువి కావాలంటే బలుపు, అహంకారం తగ్గించుకోవాలని సూచించారు.



# సీఎం కాదు.. రియల్ ఎస్టేట్ బ్రోకర్

మొదటిపేజీ తరువాయి

బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి అక్రమాలపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి హిల్ట్ పాలసీ పేరుతో మరో భారీ కుంభకోణానికి తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. మొదట మూసీ భూములు, ఆ తర్వాత రీజినల్ రింగ్ రోడ్డు, సెంట్రల్ యూనివర్సిటీ భూములపై పడ్డ రేవంత్ దృష్టి.. ఇప్పుడు హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను దోచుకోవడంపై పడిందని విమర్శించారు. ఒకప్పుడు ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం నుంచి పారిశ్రామికవేత్తలు చవకగా భూములు తీసుకున్నారని, ఇప్పుడు ఆ భూముల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాలు కట్టుకునేందుకు రేవంత్ రెడ్డి అతి తక్కువ ధరకే అనుమతులు ఇస్తూ రియల్ దందా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
దాదాపు 9300 ఎకరాల భూమిని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తూ, ఐదారు వందల మంది కోసం 5 లక్షల కోట్ల రాష్ట్ర ప్రజల ఆస్తిని తాకట్టు పెడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సగం డబ్బులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల జేబుల్లోకి వెళ్తున్నాయని, ఎవరి అబ్బ సొత్తని ఈ భూములను ధారాదత్తం చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రైవేట్ వ్యక్తులకు భూములను అప్పజెప్పే ఈ పాలసీని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు మోసం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. గత ప్రభుత్వం 24 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 17 శాతం మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. రిజర్వేషన్ల పేరుతో నాటకాలాడుతున్న కాంగ్రెస్ పార్టీకి బీసీ సోదరులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.



# పవన్ కల్యాణ్‌వి తెలివితక్కువ మాటలు

- కోనసీమకు తెలంగాణ నేతల దిష్టి తగిలిందన్న పవన్ కల్యాణ్
- పవన్‌వి తెలివితక్కువ మాటలంటూ జగదీష్ రెడ్డి కౌంటర్
- మా దిష్టి కాదు, ఏపీ వాళ్ల దిష్టే హైదరాబాద్‌కు తగిలిందన్న జగదీశ్
- మెదడు వాడకుండా మాట్లాడేవాళ్లు డిప్యూటీ సీఎంలయ్యారంటూ విమర్శ
- రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ దుమారం రేపిన 'దిష్టి' వ్యాఖ్యలు

హైదరాబాద్, (ప్రజాస్వరం):

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన 'దిష్టి' వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల మధ్య రాజకీయ దుమారం రేపుతున్నాయి. కోనసీమ పచ్చదనానికి తెలంగాణ నేతల దిష్టి తగిలిందన్న పవన్ వ్యాఖ్యలపై తెలంగాణ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్‌వి తెలివితక్కువ మాటలని, మెదడుకు పనిచెప్పకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.
"మా దిష్టి వాళ్లకు తగలడం కాదు, ఇన్నేళ్లుగా వాళ్ల దిష్టే మా తెలంగాణకు, హైదరాబాద్‌కు తగిలింది" అని జగదీశ్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ప్రతిరోజూ వందలాది మంది ఏపీ నుంచే హైదరాబాద్‌కు వస్తున్నారని, అలాంటప్పుడు తమ దిష్టి ఎలా తగులుతుందని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ దిష్టి తగులుతుందని అంత భయంగా ఉంటే, ఓ దిష్టిబొమ్మ పెట్టుకోవాలని, దాన్ని తామేమీ ఆపలేదని వ్యంగ్యంగా అన్నారు. "ఇంత తెలివిలేని వాళ్లు కూడా ఉప ముఖ్యమంత్రులు అవుతున్నారంటే ఆశ్చర్యంగా ఉంది" అంటూ జగదీశ్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.
బుధవారం కోనసీమ జిల్లా రాజోలులో 'పల్లె పండుగ 2.0' కార్యక్రమంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పచ్చని కోనసీమకు తెలంగాణ నాయకుల దిష్టి తగిలింది. ఇక్కడి కొబ్బరి చెట్ల పచ్చదనాన్ని చూసే బహుశా వారికి ప్రత్యేక రాష్ట్రం ఆలోచన వచ్చిందేమో" అని వ్యాఖ్యానించారు. నరుడి దిష్టికి రాయి కూడా పగిలిపోతుందని ఆయన పేర్కొన్నారు.
పవన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశం కాగా, జగదీశ్ రెడ్డి తాజా ప్రతిస్పందనతో రాజకీయ వేడి మరింత పెరిగింది. ఈ మాటల యుద్ధం రెండు రాష్ట్రాల మధ్య ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.




# ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదు

- చొరబాటుదారులు ఆధార్ కార్డులు తీసుకుంటున్నారు
- దీనిపై కేంద్రం, పోలీసులు దృష్టి సారించాలి
- సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు
- ఓటర్ల జాబితా సవరణ పిటిషన్లపై స్పందించిన కోర్టు

హైదరాబాద్, (ప్రజాస్వరం):

భారత పౌరులు కాని వ్యక్తులు, ముఖ్యంగా చొరబాటుదారులు సైతం ఆధార్ కార్డు పొందుతున్న విషయం పట్ల సుప్రీంకోర్టు గురువారం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. ''ఒక వ్యక్తికి ఆధార్ కార్డు ఉందని దాని ఆధారంగా అతన్ని ఓటరుగా చేయాలా? విదేశీ కార్మికులకు, చొరబాటుదారులకు కూడా ఓటు హక్కు ఇవ్వాలా?'' అని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది.
ఓటర్ల జాబితాకు సంబంధించిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో నిర్వహించకూడదని కోరుతూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం (జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి సభ్యులుగా) ఈ కేసులను విచారించింది.
''ఆధార్ అంటే పౌరసత్వ ధృవీకరణ కాదు''
ఆధార్ కార్డు భారత పౌరసత్వానికి రుజువు కాదని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టంచేసింది. ''ఆధార్ కార్డు ప్రధానంగా సామాజిక సంక్షేమ పథకాలు, రేషన్, ఇతర ప్రయోజనాలు అందరికీ అందేలా చూడడానికి రూపొందించిన వ్యవస్థ మాత్రమే. దాన్ని పౌరసత్వ ధృవీకరణగా ఉపయోగించలేం'' అని ధర్మాసనం గట్టిగా వ్యాఖ్యానించింది.

**అదే సమయంలో కోర్టు ఆందోళన వ్యక్తంచేస్తూ ఈ క్రింది ప్రశ్నలు సంధించింది:**

రేషన్ కోసం ఆధార్ తీసుకున్న వ్యక్తిని ఓటర్‌గా చేయాలా?
విదేశీ పౌరులు ఇక్కడ కార్మికులుగా పనిచేస్తే వారికి కూడా ఓటు హక్కు ఇవ్వాలా?
చొరబాటుదారులు ఆధార్ కార్డు పొందితే వారికి ఓటు హక్కు కల్పించాలా?
ఓటరు నమోదు ఫారం6లో సమర్పించిన వివరాలు సత్యమైనవేనా, పౌరసత్వం ఉన్నవారివేనా అని పరిశీలించి నిర్ణయం తీసుకునే పూర్తి అధికారం ఎన్నికల సంఘానికి ఉందని కోర్టు గుర్తుచేసింది.

**"ప్రజాస్వామ్యంపై దాడి"**

పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ సామాన్య పౌరులపై, ముఖ్యంగా నిరక్షరాస్యులపై, పేదలపై అన్యాయమైన భారం మోపుతుందని ఆయన వాదించారు. ''లక్షలాది మంది పౌరులు తమ పౌరసత్వాన్ని మళ్లీ మళ్లీ నిరూపించుకోవాల్సి వస్తుంది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19, 21లకు విరుద్ధం. ఈ ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది'' అని కపిల్ సిబల్ ఆందోళన వ్యక్తంచేశారు.

**తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లో ఆంక్షలు కోరిన పిటిషన్లు**

తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం చేపట్టబోతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిలిపివేయాలని కోరుతూ ఈ మూడు రాష్ట్రాలకు చెందిన డీఎంకే, సీపీఎం, టీఎంసీ పార్టీలు, కొందరు వ్యక్తులు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్లను ప్రత్యేకంగా విచారించాలని నిర్ణయిస్తూ, డిసెంబర్ 1లోపు తమ స్పందన తెలియజేయాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. వచ్చే వారం ఈ అంశంపై మరింత వివరంగా విచారణ కొనసాగనుంది. ఓటర్ల జాబితా ప్రక్షాళ చేయడం అవసరమే అయినప్పటికీ, అది పౌరుల హక్కులను దెబ్బతీసేలా ఉండకూడదనే సూత్రంతో సుప్రీంకోర్టు ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. రాబోయే రోజుల్లో ఈ కేసు దేశవ్యాప్తంగా ఓటరు గుర్తింపు, పౌరసత్వం, చొరబాటు వలసలపై పెద్ద చర్చను రేకెత్తించే అవకాశం ఉంది.



# బీఆర్ఎస్, బీజేపీ.. బీసీ ద్రోహులు..

- బీసీ రిజర్వేషన్‌కి కట్టుబడి ఉన్నాం ..
- కొన్ని పార్టీలు బీసీ ల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నాయి..
- ప్రభుత్వంగా మేం చేయాల్సిన పనుల్ని చేశాం..
- కోర్టులో రిజర్వేషన్ కొట్టేస్తే నవ్వుకుంటున్నారు..


హైదరాబాద్, (ప్రజాస్వరం):

బీసీ రిజర్వేషన్ అంశంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీసీల కోసం పోరాడేది తాము మాత్రమేనని, ఇతర పార్టీలు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం మొసలి కన్నీళ్లు కారుస్తున్నాయని తీవ్ర విమర్శలు చేశారు.. బీఆర్ఎస్, బీజేపీ. బలహీన వర్గాల ద్రోహులు అని మండిపడ్డారు.. గతంలో ఇతర రాష్ట్రాల్లోనూ రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్న కోర్టు తీర్పులు ఉన్నప్పటికీ, ఈ పరిమితిని అధిగమించేందుకు ప్రభుత్వం సేకరించిన డాటా, నివేదికలు ఆధారంగా కోర్టులో సమర్థవంతంగా వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. అసలు BRS కోర్టులో ఇంప్లీడ్ ఎందుకు కాలేదు? అని పొన్నం ప్రశ్నించారు.. సిగ్గులేకుండా బయట విమర్శలు చేసే బీఆర్ఎస్ నాయకులు కోర్టులో మాత్రం లేరు అని మంత్రి ఆరోపించారు. కోర్టులో రిజర్వేషన్ నిలిపేస్తే బీఆర్ఎస్ నేతలు నవ్వుకుంటున్నారని విమర్శించారు. అటు.. బీసీ రిజర్వేషన్ల అమలులో అడ్డంకులు తొలగించేందుకు కేంద్రం సహకరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్న నిధులు ఇప్పించేందుకు బీజేపీ నేతలు ప్రయత్నం చేయడం లేదా? అని ప్రశ్నించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు 42% రిజర్వేషన్లతోనే జరపాలన్న ఆలోచన ఉందని తెలిపారు పొన్నం.. ఇక బీసీ సర్వేలో పాల్గొనని పార్టీలకు మాట్లాడే నైతిక హక్కు లేదని పొన్నం తీవ్రంగా హెచ్చరించారు. కేంద్రంలో మా ప్రభుత్వం ఉంటే గంటల్లో బీసీ రిజర్వేషన్ అమలు అయ్యేదన్న ఆయన.. మేము కోర్టులో చేస్తున్న పని మీకూ తెలుసు. తెలిసీ మాపై ఆరోపణలు చేయొద్దు. సలహాలు ఇవ్వండి.. తీసుకుంటాం.. కానీ, రాజకీయ పార్టీల ఒత్తిడికి లోనవ్వొద్దు అని సచించారు.. బీజేపీ-బీఆర్ఎస్ బీసీ ద్రోహులు అని మండిపడ్డారు పొన్నం.. బలహీన వర్గాల పట్ల బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అన్యాయం చేశాయని తీవ్రంగా మండిపడ్డారు. రాజ్యాంగం ఏం చెబుతుందో తెలియకపోతే తెలుసుకోవాలి. గిరిజన ప్రాంతాల్లో వారికి హక్కుగా రిజర్వేషన్ ఇవ్వాలి.. బీసీ సర్వేలో పాల్గొనని వారు ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదం." అని వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

మక్తల్,నవంబర్, 27(ప్రజాస్వరం):

మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం కాంగ్రెస్ పార్టీ నర్వ టౌన్ ప్రెసిడెంట్ వావిళ్ల వెంకటేశ్వర రెడ్డి గత 15 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో పని చేసినారు , మరియు యువజన కాంగ్రెస్ ముక్తల్ నియోజకవర్గ కార్యదర్శి పాతర్చేడ్ రామన్ గౌడ్ . గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ కొరకు పని చేశారు. కానీ పార్టీలో తగిన గుర్తింపు లేదని ప్రజలకి ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోతున్నామని పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి టౌన్ అధ్యక్ష పదవికి, నియోజకవర్గ యువజన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్టు వీరిరువురు జిల్లా అధ్యక్షుల వారికి ఈరోజు రాజీనామా లెటర్ సమర్పించినారు.



# గ్రూప్ 2 ర్యాంకర్లకు హైకోర్టులో భారీ ఊరట

- **సింగిల్ బెంచ్ తీర్పును సస్పెండ్ చేసిన డివిజన్ బెంచ్**
- **500 మందికి లభించిన ఊరట**
- **టీజీపీఎస్సీకి హైకోర్టు కీలక ఆదేశాలు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

2015-16 గ్రూప్2 ర్యాంకర్లకు తెలంగాణ హైకోర్టులో ఊరట దక్కింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును ప్రత్యేక డివిజన్ బెంచ్ సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 2019లో ప్రకటించిన గ్రూప్2 ఫలితాలను, ఎంపిక జాబితాను పూర్తిగా రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ జడ్జి జస్టిస్ టి.వినోద్ కుమార్ సంచలన తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ తీర్పు ప్రకారం ట్యాంపరింగ్ జరిగిన, వైట్నర్ వాడిన, డబుల్ బబ్లింగ్ ఉన్న, తుడిచివేతలు ఉన్న పార్ట్‌బి (మెయిన్స్) జవాబు పత్రాలను మళ్లీ మూల్యాంకనం చేయడం చట్టవిరుద్ధమని, అలాంటి పత్రాలను పక్కన పెట్టి మిగతావాటిని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా ఎనిమిది వారాల్లో తిరిగి మూల్యాంకనం పూర్తి చేసి కొత్త జాబితా విడుదల చేయాలని టీఎస్పీఎస్సీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ తీర్పును టీఎస్‌పీఎస్సీ, ర్యాంకర్లు ఇద్దరూ డివిజన్ బెంచ్‌లో సవాలు చేశారు. బుధవారం చీఫ్ జస్టిస్ ఆలోక్ ఆరాదే, జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి ధర్మాసనం విచారణ చేపట్టింది. సింగిల్ బెంచ్ తీర్పు అమలును పూర్తిగా నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో 2019లో ఎంపికైన ర్యాంకర్లకు ఉద్యోగాలు కొనసాగే అవకాశం ఏర్పడింది.

**నేపథ్యం ఏమిటి?**

2015-16లో నిర్వహించిన గ్రూప్2 పరీక్షల్లో మెయిన్స్ పార్ట్‌బి జవాబు పత్రాల్లో విస్తృతంగా ట్యాంపరింగ్ జరిగిందని, వైట్నర్ వాడారని, రాసిన తర్వాత తుడిచివేశారని, డబుల్ బబ్లింగ్ ఉందని పలువురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటైన సాంకేతిక నిపుణుల కమిటీ కూడా ట్యాంపరింగ్ జరిగినట్టు నిర్ధారించింది. అయితే అలాంటి పత్రాలను పక్కన పెట్టకుండా, వాటిని కూడా మూల్యాంకనంలోకి తీసుకుని 2019 అక్టోబరు 24న ఫలితాలు ప్రకటించడం చట్టవిరుద్ధమని సింగిల్ బెంచ్ తేల్చింది.

**ర్యాంకర్ల వాదన**

2019లో ఎంపికైన వారిలో ఎక్కువమంది జవాబు పత్రాలు సరిగ్గా ఉన్నాయని, కేవలం కొద్ది శాతం పత్రాల్లోనే సమస్య ఉందని, ట్యాంపరింగ్ జరిగిన పత్రాలను మాత్రమే తొలగించి మిగతావాటితో ఫలితాలు ప్రకటించవచ్చని, పూర్తి పరీక్షనే రద్దు చేయడం అన్యాయమని ర్యాంకర్ల తరఫు న్యాయవాదులు వాదించారు.

**తదుపరి విచారణ ఎప్పుడు?**

డివిజన్ బెంచ్ కేసును వివిధ పిటిషన్లను క్లబ్ చేసి డిసెంబర్ 3వ తేదీకి వాయిదా వేసింది. అప్పటిదాకా సింగిల్ బెంచ్ తీర్పు అమలుకు స్టే కొనసాగుతుంది. దీంతో దాదాపు 500 మందికి పైగా 2015 గ్రూప్2 ర్యాంకర్లు పెద్ద ఉపశమనం పొందారు. అయితే పూర్తి తీర్పు రాకముందే ఎవరి ఖరారు కాలేదని, ఇంకా న్యాయపోరాటం కొనసాగుతుందని వారు తెలిపారు.



# కాళోజీ యూనివర్సిటీ అవినీతిపై చర్యలు తీసుకోవాలి



**మొదటిపేజీ తరువాయి**

అక్రమాలు, వివాదాలకు నిలయంగా మారడం అత్యంత శోచనీయమని లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు.

ఇటీవలి కాలంలో కాళోజీ విశ్వవిద్యాలయం కేంద్రంగా జరిగిన పరిణామాలు వైద్య విద్యార్థులు, తల్లిదండ్రులతో పాటు సమాజంలోని అన్ని వర్గాలలో తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు. మార్పు తెస్తామంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, రెండేళ్ల వ్యవధిలోనే స్కాంలకు చిరునామాగా మారడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు విద్యా సంస్థలు సైతం అవినీతికి కేంద్రంగా మారడం రాష్ట్ర ప్రభుత్వ దిగజారుడుతనానికి, రేవంత్ రెడ్డి విలువల్లేని తనానికి నిదర్శనమని అన్నారు. మహాకవి శ్రీశ్రీ గారు "కాదేదీ కవితకు అనర్హం" అంటే.. రేవంత్ రెడ్డి "కాదేదీ స్కాంకు అనర్హం" అని చెప్పడంతో పాటు చేసి చూపిస్తున్నారని విమర్శించారు.

' వైద్య విద్య మార్కుల రీవాల్యుయేషన్ ప్రక్రియపై కొద్ది రోజులుగా వరుసగా తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నప్పటికీ, ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉన్నట్లు? పీజీ వైద్య పరీక్షల్లో ఫెయిల్ అయిన ఐదుగురు విద్యార్థులు, కొద్ది రోజులకే ఎలా పాస్ అవుతారు? ఈ అక్రమాల వెనుక విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. నందకుమార్ రెడ్డి సూత్రధారి అని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఫెయిల్ అయిన విద్యార్థులంతా ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు చెందినవారే కావడం, వైస్ ఛాన్సలర్ ఆ కాలేజీలతో ఎన్ని కోట్ల రూపాయల డీల్ చేసుకున్నారనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. కాళోజీ యూనివర్సిటీ స్కాం విషయంలో వీసీ వెనుక ఉన్న ప్రభుత్వ పెద్దలు ఎవరు? ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నది? ఈ స్కాం వాస్తవాలు వెలుగు చూడకుండా, వీసీ పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఎవరు అడ్డుపడుతున్నారు? రీకౌంటింగ్ తర్వాత ఓ విద్యార్థి పాస్ కావడం కాళోజీ విశ్వవిద్యాలయ చరిత్రలోనే మొదటిసారి కావడం, ఇది నిబంధనల ఉల్లంఘనకు స్పష్టమైన ఉదాహరణ. ' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

' విశ్వవిద్యాలయ నిబంధనలు, నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎమ్‌సీ) మార్గదర్శకాలు, హైకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ ఈ అక్రమాలు జరగడం వైద్య విద్యా వ్యవస్థకు మాయని మచ్చ. విశ్వవిద్యాలయం, ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం రీకౌంటింగ్‌కు మాత్రమే అవకాశం ఉంటుంది, కానీ రీవాల్యుయేషన్ చేయడం అనేది అక్రమం. పరీక్షలు ముగిసిన తర్వాత వైస్ ఛాన్సలర్ స్వయంగా సమాధాన పత్రాల్లోని క్రాస్ మార్క్ ఉన్న పేజీల్లో విద్యార్థులతో సమాధానాలు రాయించి, తిరిగి మూల్యాంకనం చేయించి, ఎక్కువ మార్కులు వేయించి ఐదుగురిని పాస్ చేయించారని అందులో ఒక విద్యార్థి విజిలెన్స్ విచారణలో స్పష్టంగా వెల్లడించాడు. పీజీ వైద్య పరీక్షలను సజావుగా నిర్వహించడంలో వైస్ ఛాన్సలర్ పూర్తి వైఫల్యం చెందారు. సమర్థవంతమైన అధికారులకు అవకాశం కల్పించకుండా రాజకీయ అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల యూనివర్సిటీ ఖ్యాతి రోడ్డున పడింది. ఈ మొత్తం తతంగంలో పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారినట్లు స్పష్టమవుతోంది. ఇది ఒక్క కాళోజీ విశ్వవిద్యాలయానికి సిగ్గుచేటు మాత్రమే కాదు, దేశంలోనే అత్యంత నీచమైన ఘటనగా నిలుస్తుంది. ' అని హరీశ్‌రావు అన్నారు.

' అసలు రీవాల్యుయేషన్ చేసే అధికారం వైస్ ఛాన్సలర్‌కు ఎవరు ఇచ్చారు? సమాధాన పత్రాలను తిరిగి విద్యార్థులకు ఇచ్చి సమాధానాలు రాయించమని వీసీకి చెప్పినవారు ఎవరు? ఫెయిల్ అయిన వారిని పాస్ చేయాలని ఆదేశించినవారు ఎవరు? ఆరోగ్య శాఖ నియమించిన కమిటీ అవకతవకలను గుర్తించినప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఈ స్కాంలో ప్రభుత్వం కాపాడుతున్న ఆ పెద్ద మనిషి ఎవరు? ఇది మాత్రమే కాదు ఎంబీబీఎస్ పరీక్షలలో కూడా కొందరు అక్రమంగా పాస్ అవడం, మాన్యువల్ మార్కుల సవరణలు, సర్వర్ మార్పులు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై విద్యార్థులు ఫోరెన్సిక్ ఆడిట్ డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు నిరాకరిస్తుంది? కాళోజీ వర్సిటీ కేంద్రంగా జరుగుతున్న స్కాంలు బయటపడతాయనే భయమా? ప్రతిష్ఠాత్మకమైన కాళోజీ విశ్వవిద్యాలయ పరీక్షా వ్యవస్థ పూర్తిగా అక్రమాలకు నిలయంగా మారడం దురదృష్టకరం, ఇది విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అర్హత లేని విద్యార్థులను వైద్య విద్యలో అడ్డదారిలో పాస్ చేస్తే ప్రజల ప్రాణాలు తీస్తారు.. అది ఎవరిది బాధ్యత? కమిషన్ల కోసం కక్కుర్తి పడి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం.' అని హరీశ్‌రావు విమర్శించారు.

' వైస్ ఛాన్సలర్ పై అవినీతి ఆరోపణలు వస్తున్నప్పటికీ, ఫేక్ ఇన్‌స్పెక్షన్లు, వైద్య, నర్సింగ్ కాలేజీల నుండి భారీ మొత్తాలు వసూలు చేయడం వంటివి ప్రతికల ద్వారా వెలుగు చూస్తున్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? తక్షణం చర్యలు తీసుకోవాలి' అని గవర్నర్, NMC చైర్మన్‌ను విజ్ఞప్తి చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వైస్ ఛాన్సలర్ నందకుమార్ రెడ్డిని వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ కేంద్రంగా జరిగిన అవినీతి, అక్రమాలపై పూర్తి విచారణ జరపాలన్నారు. వీసీకి అండగా ఉన్న రాజకీయ పెద్దలెవరో బహిర్గతం చేయాలని కోరారు. ఆరోగ్య శాఖ, విజిలెన్స్ శాఖ దర్యాప్తు నివేదికలను బయట పెట్టాలన్నారు. ఎంబీబీఎస్, పీజీ పరీక్షల మోసాలు, మార్కుల రీవాల్యుయేషన్, సర్వర్ మార్పులు మొదలైనవాటిపై పూర్తి ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు, అవకతవకలు జరగకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఢిల్లీలో ఈగల్ ఆపరేషన్

- **20 ప్రాంతాల్లో ఒకేసారి తనిఖీలు**
- **50 మంది నైజీరియన్ల అరెస్ట్**
- **ఆపరేషన్‌లో పాల్గొన్న 124 మంది**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**



మాదకద్రవ్య రహిత తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక దళం ఈగల్ ఫోర్స్ భారీ స్థాయి ఆపరేషన్లతో మరోసారి సంచలనాన్ని సృష్టించింది. దేశవ్యాప్తంగా విస్తరించిన డ్రగ్స్ నెట్‌వర్క్‌లను ధ్వంసం చేయడానికి విభిన్న రాష్ట్రాల్లో సమన్వయంతో చర్యలు చేపట్టింది. ఈ దాడుల్లో ముఖ్యంగా ఢిల్లీ, గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నం ప్రాంతాల్లో ఒకేసారి భారీ విజిల్‌ఆపరేషన్ చేపట్టడం గమనార్హం.

ఢిల్లీలో మాత్రం ఆపరేషన్‌ను యుద్ధప్రాతిపదికన నిర్వహించారు. అక్కడి క్రైమ్ బ్రాంచ్‌తో సమన్వయం చేస్తూ ఈగల్ ఫోర్స్ ఒక భారీ సంయుక్త ఆపరేషన్‌ను అంసలు చేసింది. ఈ క్రమంలో ఢిల్లీలో క్రైమ్ బ్రాంచ్‌కు చెందిన 100 మంది అధికారులు, ఈగల్ ఫోర్స్‌కు చెందిన 124 మంది అధికారులు పాల్గొనడంతో మొత్తం దాదాపు 225 మందికి పైగా సిబ్బంది ఒక్కసారిగా రోడ్డెక్కారు. మెహ్రౌలి, సంత్ నగర్, ప్రతాప్ ఎన్‌క్లేవ్, పృథ్వీ పార్క్, చంద్ర నగర్ వంటి 20కు పైగా ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు, పరిశోధనలు జరిపారు.

ఈ కాంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా గడువు ముగిసిన వీసాలతో అక్రమంగా నివసిస్తున్న 50 మందికి పైగా నైజీరియా పౌరులను అదుపులోకి తీసుకున్నారు. వీరంతా దేశవ్యాప్తంగా మాదకద్రవ్య రవాణాకు పాల్పడుతున్న ఒక పెద్ద నైజీరియన్ డ్రగ్ కార్టెల్‌లో కీలక పాత్రధారులని దర్యాప్తులో వెల్లడైంది. ఈ దాడుల్లో పలు ప్రదేశాల్లో భారీగా మాదకద్రవ్యాలు స్వాధీనం చేయడం కూడా పోలీసు బృందాలకు కీలక విజయంగా నిలిచింది.

ఇక గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నంలో కూడా ఈగల్ ఫోర్స్ స్థానిక పోలీసులతో కలిసి కీలక ఆపరేషన్లు చేపట్టింది. అక్కడి డ్రగ్ కింగ్‌పిన్‌లు, వారికి సహాయకులైన సప్లయర్లు, అలాగే సెక్స్‌వర్కర్ల పేరుతో వ్యవహరిస్తూ డ్రగ్స్ సరఫరా చేస్తున్న మహిళలను గుర్తించారు. అంతేకాకుండా, డ్రగ్‌లను తరలించేందుకు ఉపయోగించే మ్యూల్ ఖాతాదారులని కూడా ట్రాక్ చేసి గుర్తించడం ఈ ఆపరేషన్‌లో మరో ముఖ్య విజయంగా నిలిచింది.

ఈ దాడులతో డ్రగ్ ముఠాలపై తెలంగాణ పోలీసుల ప్రత్యేక దళం మరోసారి తమ దృఢసంకల్పాన్ని స్పష్టంగా చూపించింది. మాదకద్రవ్య రవాణాను అరికట్టడమే కాకుండా జాతీయస్థాయి నెట్‌వర్క్‌లను ధ్వంసం చేయాలనే లక్ష్యంతో ఈగల్ ఫోర్స్ తన చర్యలను మరింత వేగవంతం చేస్తోందని అధికార వర్గాలు తెలిపాయి.

# హిల్ట్ పాలసీపై అసత్య ప్రచారాలు

- **హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి కాపాడాలన్నదే మా లక్ష్యం**
- **లేదంటే భాగ్యనగరం మరో ఢిల్లీలా మారకతప్పదు**
- **విపక్షాలు ప్రతి నిర్ణయాన్ని తప్పు పడుతున్నాయి**
- **విద్యుత్ పాలసీలపైకూడా తప్పుడు ప్రచారాలు ఎందుకు**
- **విపక్షాలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి నల్లారి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాజధాని హైదరాబాద్‌లోని కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ (ఔటర్ రింగ్ రోడ్) వెలుపలికి తరలించే ప్రణాళికను ప్రభుత్వం రూపొందిస్తోందని వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే కీలక నిర్ణయాలు తీసుకోనుందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో అమలు చేయనున్న హిల్ట్ (హైదరాబాద్ ఇండస్ట్రీస్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్) పాలసీ ఎన్నో రకాలుగా ప్రయోజనకరమని పేర్కొన్నారు. ''ఈ పాలసీ ద్వారా ప్రభుత్వానికి భారీ ఎత్తున ఆదాయం వస్తుంది. ఆ ఆదాయాన్ని పూర్తిగా ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఉపయోగిస్తాం'' అని మంత్రి హామీ ఇచ్చారు.

**ప్రతిపక్షంపై విరుచుకుపడ్డ ఉత్తమ్**

ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేతలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంపైనా నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. ముఖ్యంగా రామగుండం, పాల్వంచ, మక్తల్ ప్రాంతాల్లో ప్రతిపాదిత మూడు కొత్త థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం వెనుక దాదాపు రూ.50 వేల కోట్ల స్కామ్ దాగి ఉందంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా తోసిపుచ్చారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ''విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కేటాయించిన విద్యుత్ కేంద్రాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదో ముందు వివరించాలి. భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కాలం చెల్లిన సబ్‌క్రిటికల్ సాంకేతికతతో నిర్మించారు. దీంతో ఆర్థికంగా, పర్యావరణపరంగా భారీ నష్టం వాటిల్లింది. ప్రస్తుతం ఆ ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. అదే విధంగా యాదాద్రి థర్మల్ ప్లాంట్ ఉత్పత్తి ఖర్చు కూడా అధికంగా మారింది. ఛత్తీస్‌గఢ్ నుంచి జరిపిన విద్యుత్ కొనుగోళ్లలో కూడా వందల కోట్ల రూపాయల అవకతవకలు జరిగాయి'' అని మంత్రి ఆరోపించారు.ఇంకా నిర్మాణం ప్రారంభం కాని, మంజూరు కాని విద్యుత్ కేంద్రాల్లో అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నిస్తూ, బీఆర్ఎస్ నేతలు కేవలం రాజకీయ లబ్ధి కోసమే అవాస్తవ ప్రచారం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

**రూ.50 వేల కోట్ల స్కామ్ ఆరోపణలు**

రామగుండం (పెద్దపల్లి జిల్లా), పాల్వంచ (జోగులాంబ గద్వాల జిల్లా), మక్తల్ (నారాయణపేట జిల్లా)లో 800 మెగావాట్ల చొప్పున మూడు అత్యాధునిక సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాలను నిర్మించాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఈ మూడు ప్లాంట్ల మొత్తం సామర్థ్యం 2,400 మెగావాట్లు కాగా, ఈ ప్రాజెక్టుల వెనుక దాదాపు రూ.50 వేల కోట్లకు పైగా అవినీతి జరిగే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ఆరోపణలను పూర్తిగా కొట్టిపారేస్తూ, కొత్త ప్లాంట్లు అత్యాధునిక సాంకేతికతతో, పర్యావరణ హితంగా నిర్మించబోతున్నామని, రాష్ట్ర విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యుత్ రంగంలో పారదర్శకత, సమర్థవంతమైన నిర్ణయాల దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందనే సంకేతం ఈ మీడియా సమావేశం ద్వారా స్పష్టమవుతోంది.




# కేసీఆర్ ఓఎస్‌డీని విచారించిన సెట్

**మొదటిపేజీ తరువాయి**

రాజశేఖర్ రెడ్డిని సిట్ విచారణకు పిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా రాజకీయ ప్రత్యర్థులు, వ్యాపారవేత్తలు, మీడియా ప్రతినిధుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. ఈ కేసులో ఇప్పటికే పలువురు పోలీసు అధికారులను సస్పెండ్ చేయగా, కీలక నిందితుడిగా ఉన్న మాజీ అధికారి రాధాకిషన్ రావును అరెస్టు చేశారు. 'బీఆర్ఎస్ సుప్రీం' ఆదేశాల మేరకే తాము పనిచేశామని రాధాకిషన్ రావు తన రిమాండ్ రిపోర్టులో పేర్కొనడం సంచలనం రేపింది. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన రాజశేఖర్ రెడ్డిని విచారించడం ద్వారా మరిన్ని వివరాలు రాబట్టాలని సిట్ భావిస్తోంది.

రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈ కేసులో మరికొందరు కీలక వ్యక్తులను కూడా సిట్ విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ దర్యాప్తు ఫలితాలు తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.




# ప్రపంచానికే ఆదర్శం మన యువత.. వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది

- **భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు**
- **వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని**
- **అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు**
- **దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్**
- **యాప్‌ల నుంచి డీప్-టెక్ వైపు యువత అడుగులు**

**నేషనల్‌బ్యూరో, (ప్రజాస్వరం):**




భారత యువత, ముఖ్యంగా జెన్‌జెడ్ (Gen Z) తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్I'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్‌జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కి చెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్‌టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.



## తొలి విడత పంచాయతీ నామినేషన్లపై
# కలెక్టర్ హైమావతి సమీక్ష

**దౌల్తాబాద్, నవంబర్ 27 (ప్రజా స్వరం) :**

2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 తొలి విడత నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి గురువారం దౌల్తాబాద్, రాయపోల్ మండలాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దౌల్తాబాద్ మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ స్వీకరణను పరిశీలించిన కలెక్టర్, ఈ మండలంలో ఏర్పాటు చేసిన నాలుగు క్లస్టర్లలో దౌల్తాబాద్, దీపాయంపల్లి, లింగరాజ్‌పల్లి గ్రామాల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో నుండి వివరాలు తెలుసుకున్నారు. హెల్ప్‌డెస్క్ పనితీరును పరిశీలిస్తూ అభ్యర్థులకు అవసరమైన సమాచారాన్ని స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థి వివరాలను పూర్తిగా తనిఖీ చేసిన తరువాతనే నామినేషన్ పత్రాలు స్వీకరించాలని స్టేజ్-1, 2 ఏఆర్‌ఓలకు ఆదేశాలు జారీ చేశారు. క్లస్టర్ పరిసరాల్లో 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలు చేసి, అభ్యర్థితో ఇద్దరినే అనుమతించాలని పోలీసులకు సూచించారు. తదుపరి, గ్రామపంచాయతీ ప్రాంగణంలోని అంగన్వాడి కేంద్రం-3ను సందర్శించిన కలెక్టర్ హైమావతి, చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడారు. పూర్వ ప్రాథమిక విద్యలో అవసరమైన సౌకర్యాలు, బలవర్ధక ఆహారం, ఆట వస్తువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని అంగన్వాడీ టీచర్‌ను ఆదేశించారు. ఆహార పదార్థాల నాణ్యతను కూడా తనిఖీ చేశారు. రాయపోల్ మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, ఈ మండలంలో ఏర్పాటు చేసిన ఐదు క్లస్టర్లలో రాయపోల్, తిమ్మక్కపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో వివరాలు తెలుసుకున్నారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పత్రాలను పూర్తిగా తనిఖీ చేసిన తరువాతనే స్లిప్ ఇవ్వాలని ఆదేశించారు. అలాగే అనాజిపూర్ క్లస్టర్‌లోని అనాజిపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ క్లస్టర్‌లో అనాజిపూర్, మంతూరు, చిన్నమాసన్‌పల్లి, ఆరేపల్లి (ఎస్‌జె) గ్రామాల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నియమావళి మేరకు ప్రతిదాన్ని ఖచ్చితంగా తనిఖీ చేసి స్లిప్ ఇవ్వాలని స్థానిక ఏఆర్‌ఓలకు సూచించారు.


# ఎన్నికల విధుల్లో పొరపాట్లకు తావివ్వరాదు

- **వికారాబాద్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష**

**వికారాబాద్, నవంబర్ 27(ప్రజా స్వరం):**




గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తు ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండ పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని ఎన్నికల సాదారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ భాష అన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్సు హాలు నందు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా ఎస్ పి లతో కలిసి గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, చేపట్టబోయే చర్యలు ,ఎన్నికల పోలింగ్ వరకు తీసుకోవాల్సిన చర్యలపై కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. మొదటి విడత ఎన్నికల నామినేషన్లు ఈ రోజు నుండి ప్రారంభమవుతున్న దృష్ట్యా సంబంధిత నోడల్ అధికారి అవసరమైన అన్ని మెటీరియల్స్ తో సిద్ధంగా ఉండాలన్నారు. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న ,రెండవ విడత పోలింగ్ డిసెంబర్ 14న, మూడో విడత పోలింగ్ డిసెంబర్ 17న జరగనున్న దృష్ట్యా ఆర్వోలు,ఏ ఆర్ ఓ లు,పి ఓ ,ఏ పి ఓ లకు, జోనల్ అధికారులు, సూక్ష్మ పరిశీలకులకు మరోసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికలను సీరియస్ గా తీసుకోవాలని , నోడల్ అధికారులు అవసరమైతే వారి కార్యాలయం నుండి లేదా ఇతర సిబ్బందిని సహాయకులుగా నియమించుకోవాలన్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్ ,ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం, ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించి ప్రతి రోజు నివేదికలు పంపే విధంగా ఎం సి సి నోడల్ అధికారి, అభ్యర్థులు ఖరారు అయిన తర్వాత అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన వివరాలు రిపోర్టులను ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి ,బ్యాలెట్ పేపర్లను బ్యాలెట్ అధికారి చూడాలని, రాజకీయ ప్రకటనలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా ద్వారా నిర్వర్తించే విధులు సంబంధిత అధికారి చూడాలన్నారు. ఎక్కడ అలసత్వానికి తావివ్వవద్దని,ఎన్నికల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నియమాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు . నోడల్ అధికారులు మరోసారి వారికి కేటాయించిన విధులను పునఃచరణ చేసుకోని ఎన్నికల నియమ ,నిబంధనలను క్షుణ్ణంగా చదివి ఎక్కడ తప్పులు దొర్లకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా ఎస్ పి స్నేహ మెహ్రా మాట్లాడుతూ జిల్లా లో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు 912 , అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు 922 గుర్తించామని,క్లస్టర్ వారిగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశంలో ఎక్స్పెండిచర్ అబ్సర్వర్ మనోహర రాజు, తాండూర్ సుబ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి ఆర్ ఓ మంగీ లాల్ , ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా పంచాయతీ అధికారి జయసుధ , నోడల్ అధికారులు పాల్గొన్నారు.




## అంబులెన్స్‌ను ప్రారంభించిన
# బీజేపీ నాయకులు





**గుమ్మడిదల, నవంబర్ 27 (ప్రజాస్వరం) :**

గుమ్మడిదల మండల కేంద్రం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం వార్డులో అంబులెన్స్ అత్యవసర వాహనంను మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్రావు,ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి గారి ప్రోత్సాహంతో నేడు గురువారం నాడు ఈ యొక్క అంబులెన్స్ వానాన్ని అన్నారం భాజపా భూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో అత్యవసర వాహనాన్ని ప్రారంభించారు! ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుమ్మడిదల బిజెపి మండల ప్రెసిడెంట్ కావలి ఐలేష్ మరియు గుమ్మడిదల మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు సారా సృజనలక్ష్మి గార్లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు!ఈ సందర్భంగా ఐలేష్ మాట్లాడుతూ ఎంపీ రఘునందన్ అన్న కృషి వల్లనే ఈ యొక్క అంబులెన్స్ వాహనం అన్నారం మున్సిపాలిటీ ప్రజలకు అతి త్వరగా అందుబాటులోకి వచ్చిందని ఆయన కొనినియాడారు! అలాగే స్థానిక కార్పొరేట్ పరిశ్రమ 261 సర్వేనెంబర్లో రైతుల భూములను లాక్కొని కబ్జా చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, భూత్ అధ్యక్షులు నరసింహ, భాగయ్య, రాజు, స్వామి, పద అధికారుల కోఆర్డినేటర్ కవిత, అనిత, మండలా నాయకులు,అశోక్, లక్ష్మీనారాయణ, కిషోర్ తదిర్లు పాల్గొన్నారు.

## ఆరెకటికల సమస్యలపై పోరాడాలంటే
# ఏక నాయకత్వం వహించాలి

- **ఆరెకటికే రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ జమాల్పూర్ బాలరాజ్**
- **కళ్యాణ్ కర్ నర్సింగరావు**

**గజ్వేల్, నవంబర్ 27 ప్రజాస్వరం :**



ఆరెకటికలు అందరూ ఒకే తాటిపై నిలబడి ఒకే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ఆరెకటికే రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ జమాల్పూర్ బాలరాజ్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో గజ్వేల్ అరెకటిక సభ్యులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరెకటికలు అందరూ ఒకే రాష్ట్రం ఒకే ఆరెకటిక అధ్యక్షుడు అనే నినాదంతో బయలుదేరి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నామని, రాష్ట్ర అధ్యక్షుని ఎన్నుకోవడం గురించి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మండలం నుంచి ముడు ఓట్లతో నియోజకవర్గం, జిల్లా అలాగే రాష్ట్ర స్థాయి వరకు అందరిని కలిసి చర్చించుకొని రాబోయే రోజుల్లో హైదరాబాద్ మహానగరంలో పెద్ద ఎత్తున ఎన్నికల నిర్వహించి ఆరెకటిక రాష్ట్ర అధ్యక్షుని ఎన్నుకుంటామని తెలిపారు. ఆరెకటికి కుల బంధువులను కలవడంతో ఇక్కడికి వెళ్లిన మంచి స్పందన లభిస్తుందని అలాగే రాష్ట్రంలో అరెకటిక కులస్తుడు ఎవరైనా రాష్ట్ర అధ్యక్ష పోటీలో ఉండవచ్చని ఈ ఎన్నికలు పూరి పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఎన్నికలు విజయవంతం చేసి అరకటిక ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం కళ్యాణ్ కర్ నర్సింగరావు మాట్లాడుతూ ఆరెకటికల యొక్క సామాజిక అంశాలను తెలుసుకోవడానికి ఒక రాష్ట్ర నాయకత్వం ఉండాలనే ఆలోచనతో మా సంఘ పెద్దలు తీసుకున్నట్టు నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నామని, అరెకటికలకు సంబంధించిన అన్ని అంశాల మీద బీసీ కమిషన్ వద్ద గాని, మా సంబంధిత నాయకుల వద్ద గాని మాట్లాడానికి ఒక నాయకత్వం కావాలని అలాంటి నాయకత్వాన్ని అందరూ కలిసి ఒకరిని ఎన్నుకొని ఏక నాయకత్వంలో మన సమస్యల మీద ముందుకు వెళ్లాలనే ఆలోచన మన సంఘ పెద్దల నిర్ణయం హర్షించదగిందని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి తమ వంతుగా సంఘ నాయకత్వం ఏర్పాటులో సహాయం అందజేస్తామని జిల్లా నుండి, ప్రతి మండలం నుండి సభ్యులను ఓటింగ్ లో పాల్గొన్నట్లు చూస్తామని తెలిపారు. అలాగే ఇతర బీసీ సామాజిక వర్గాలు ప్రభుత్వాల నుండి ఎలా లబ్ధి పొందుతున్నారో అలాంటివి మన సంఘం కూడా లబ్ది పొందాలంటే ఏక నాయకత్వం ఉండాలని అందుకు అందరు సభ్యులు ఓటింగ్ లో పాల్గొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరేకటికె కమిటీ వైస్ చైర్మన్ నేతిక రవికుమార్, జనరల్ సెక్రెటరీ దండోతికర్ జితేందర్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ మురళీధర్, కళ్యాణ్కర్ కిషన్, జమాల్పూర్ శ్రీనివాస్, కళ్యాణ్కర్ రమేష్, కళ్యాణ్ కర్ శివాజీ, జమాల్పూర్ విటల్, యాదిలాల్, నందలాల్, రాజు, రామచంద్రం, అశోక్, పెద్ద లక్ష్మణ్, శ్రీనివాస్, బన్సిలాల్, నర్సోజి, కేశు, శంకర్, చిన్న లక్ష్మణ్, రమేష్, తుక్కోజి, రాజు, పవన్, సోన్ లాల్, నిఖిల్, చందులాల్, చిన్న శ్రీను, నాగరాజు, మహేష్, సందీప్, రాజేశ్వర్, సాయికుమార్ పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం రావాలి

- **రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిపించాలి**
- **సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ విజ్ఞప్తి**

**మెదక్, నవంబర్ 27 (ప్రజా స్వరం) :**




రాష్ట్రంలో పనిచేస్తున్న 50 వేల మంది న్యాయవాదుల కోసం రక్షణ చట్టం అమలు చేయాలని సీనియర్ అడ్వకేట్, బార్ తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీలో ఉన్న రాపోలు భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం మెదక్ జిల్లా కోర్టులో న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒక సారి జరగాల్సిన కౌన్సిల్ ఎన్నికలు గత ఏడున్నర సంవత్సరాలుగా జరగకపోవడం శోచనీయమన్నారు. 2026 జనవరి 31 లోగా ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశాలతో గత్యంతరం లేక ఎన్నికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. 25 మంది కౌన్సిల్ సభ్యులు, అందులోనుండి చైర్మన్ ఎన్నుకున్నట్లయితే న్యాయవాదుల సంక్షేమం, దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న న్యాయవాదులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో అడ్వకేట్ల కు 25 కోట్ల ఇప్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని జూనియర్ న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, వారి సంక్షేమం, ఆర్థిక భద్రత కోసం నెలకు 5 నుండి 10 వేల వరకు స్టైఫెండ్ ఇవ్వాలని, ఇందుకోసం ప్రయత్నం చేస్తానన్నారు. జూనియర్ న్యాయవాదుల నైపుణ్యాభివృద్ధి కోసం, హైదరాబాద్లో నా సొంత నిధులతో లీగల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి, నిరంతర శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి, కొత్త చట్టాలు, చట్ట సవరణలు, ముఖ్యమైన కోర్టు తీర్పులపై, ప్రముఖ న్యాయవాదులు న్యాయమూర్తులతో సెమినార్లు అన్ని జిల్లాల కోర్టు సముదాయాల్లో నిర్వహించుటకు కృషి చేస్తానన్నారు. న్యాయవాదుల సంక్షేమం, ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్య బీమా పరిమితిని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేదా స్థలాలు లేని ఆర్థికంగా వెనుకబడిన న్యాయవాదులకు ఇళ్లు, ఇల్లు స్థలాలు ప్రభుత్వం కేటాయించాలన్నారు. బార్ కౌన్సిల్ పరిపాలన పారదర్శకత కోసం ప్రతి 6 నెలలకు ఒకసారి ఆదాయ వ్యయాలపై శ్వేతపత్రం విడుదల చేయడానికి కృషి చేస్తాను. 2019 నుండి నమోదు అయిన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు, అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ రాని న్యాయవాదులు కూడా స్టాండింగ్ నిబంధన లేకుండా తగిన ఫీజుతో లబ్ది పొందేలా కృషి చేస్తానన్నారు. 41ఏ లేదా బీ ఎన్ఎస్ఎస్ 35 యొక్క దుర్వినియోగం నియంత్రించేందుకు కృషి చేస్తానని భాస్కర్ పేర్కొన్నారు. నోటరీ నోటిఫికేషన్ విడుదల, నోటరీ అపాయింట్మెంట్ కోసం కృషి చేస్తాని తెలిపారు. 60 సంవత్సరాలు దాటిన సీనియర్ అడ్వకేట్ కు పెన్షన్ లేదా రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని, న్యాయవాదులందరికీ మరణానంతర లబ్ధిని 20 లక్షలకు పెంపుతో పాటు కాంగ్రెస్ పార్టీ 2019 ఎన్నికల మేనిఫెస్టోలో న్యాయవాదులకు ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాములు, సీనియర్ న్యాయవాది కొప్పుల పోచయ్య తదితరులున్నారు.



## గాంధీనగర్ పాఠశాలను సందర్శించిన డీఈవో

**మెదక్, నవంబర్ 27 (ప్రజా స్వరం) :**

మెదక్ పట్టణం లోనీ గాంధీ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మెదక్ జిల్లా విద్యా శాఖ అధికారి విజయ సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గది బోధనా అభ్యసన ప్రక్రియను గమనించారు. వారు పాఠశాలలో బోధన పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. మిడ్ లైన్ పరీక్ష నిర్వహణను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలను చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి అక్కడే భోజనం చేశారు. భోజన నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పాఠశాల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ సంవత్సరం ప్రారంభం లోనే విద్యార్థులకు నోటు పుస్తకాలను కూడా అందించడం జరిగింది అని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన బోధన జరుపుతున్నామని తెలిపారు. జిల్లాలో విద్యా ప్రమాణాలు పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు అందించారు. సెల్ ఫోన్ వాడకం, టివి చూడటం తగ్గించి చదువు పైన దృష్టి సారించాలని సూచించారు. విద్య ఒకటే మన భవిష్యత్తును మార్చుతుంది అని చెప్పారు. ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి వారికి పలు సూచనలు అందించారు.





# వైభవంగా శ్రీ కాలభైరవ స్వామీ ఆలయంలో బోనాలు

**మెదక్ నవంబర్ 26 (ప్రజా స్వరం)**

మెదక్ మండల పరిధిలోని ఖాజీపల్లి గ్రామంలోని శ్రీ కాలభైరవ స్వామి 15 వ ఆలయ వార్షికోత్సవాల సందర్భంగా రెండో రోజు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు తాళ్లపల్లి రాజశేఖర్, తాళ్లపల్లి రవిశేఖర్ ఆధ్వర్యంలో రెండవ రోజు కాలభైరవ స్వామి ఆలయంలో వేకువ జాము నుంచి ప్రత్యేక పూజాలు, అభిషేకలు హోమలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి భక్తులు బోనాలను వైభవంగా సమర్పించారు. మహిళలు పలు రకాల బోనాలను అలంకరించి కాలభైరవ స్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకువచ్చారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని భక్తులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మెదక్ బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, జిల్లా నాయకులు లోకేష్, అల్లం మధు, సుంకోజు రాజు, శేషంక్ తదితరులు పాల్గొన్నారు.



## గౌడుగుపల్లిలో సర్పంచ్ అభ్యర్థిగా మద్దెల వనజ స్వామి నామినేషన్

**దౌల్తాబాద్ నవంబర్ 27( ప్రజాస్వరం ):**

గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి మద్దెల వనజ స్వామి గురువారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత భారీగా హాజరై అభ్యర్థికి తమ అండగానాన్ని తెలియజేశారు. నామినేషన్ దాఖలు సందర్భంగా చిన్న ర్యాలీ నిర్వహించగా, గ్రామ ప్రజలు చురుకుగా పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి, తాగునీరు, రహదారులు, వెలుగు, పారిశుధ్యం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుని పని చేస్తానని వనజ స్వామి తెలిపారు. ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగి గౌడుగుపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. నామినేషన్ దాఖలు సందర్భంగా గ్రామంలో ఎన్నికలు మరింత ఊపందుకుంది.






## వికారాబాద్ కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభం

**వికారాబాద్, నవంబర్ 27(ప్రజా స్వరం):**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ షేక్ ఆష్మిన్ బాషా గార్ల తో కలసి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. హెల్ప్ లైన్ సెంటర్ ను పరిశీలించారు. జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ టివి లో వివిధ ఛానల్స్ తో పాటు లోకల్ ఛానల్స్ నుపర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్పెడిచర్ అబ్జర్వర్ మనోహర రాజు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ,డీపీఆర్ ఓ చెన్నమ్మ,, ఉద్యాన వన శాఖ అధికారి సత్తర్, ఇ డి ఎస్సి కార్పొరేషన్ బాబు మోసెస్ , జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.






## డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**జవహర్ నగర్, నవంబర్ 27, ప్రజాస్వరం:**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన తోటకూర వజ్రెష్ యాదవ్ గురువారం ఆయన నివాసంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న.. అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను పెంచుతూ ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి పార్టీకి అనుసంధానంగా ఉంటూ అభివృద్ధి కోసం కృషి చేసే నాయకుడు వజ్రేష్ యాదవ్ అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు జమాల్పూర్ నవీన్ కుమార్ గౌడుగు వేణు,నాయకులు,బల్లి శ్రీనివాస్,మారగొని వెంకటేష్ గౌడ్,మంద ఆనంద్, శ్రీనివాస్, దోయా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్: వజ్రేష్ యాదవ్ ను సత్కరిస్తున్న నాయకులు

## వికారాబాద్ జిల్లాలో సర్పంచ్ పదవుల ఎన్నికలకు నామినేషన్లు ప్రారంభం

- **సర్పంచ్ స్థానాలకు 162, పంచాయతీ వార్డు సభ్యుల స్థానాలకు 87 నామినేషన్లు దాఖలు**

**వికారాబాద్, నవంబర్ 27(ప్రజా స్వరం):**

గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 25 న విడుదల అయినందు వల్ల వికారాబాద్ జిల్లాలో మూడు విడతలలో ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో జిల్లా లోని తాండూరు, కొడంగల్ నియోజకవర్గం 8 మండలాలలో 262 గ్రామ పంచాయతీలు,2198 వార్డులకు ఎన్నికల జరగనున్నాయి. 2198 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా గురువారం నుండి నామినేషన్లు మొదలైంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను తొలగిస్తూ గెజిట్ జారి అయింది. దీంతో ఇద్దరు కన్నా ఎక్కువ సంతానం కలిగిన వారు కూడా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హత లభించింది. వికారాబాద్ జిల్లాలోని తాండూర్ రెవిన్యూ డివిజన్ పరిధిలో గురువారం నుంచి మొదటి విడత పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. పలువురు ఆశావాహులు రిజర్వేషన్లకు అనుగుణంగా సర్పంచ్ పదవులకు నామినేషన్లు దాఖలు చేస్తే ప్రక్రియను ప్రారంభించారు. కాగా శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని మొదటి విడత ఎన్నికల జరుగుతున్న తాండూరు కొడంగల్ నియోజకవర్గాల పరిధిలోని ఎనిమిది మండలాల్లో సర్పంచ్ స్థానాలకు 162 ,పంచాయతీ వార్డు సభ్యుల స్థానాలకు 87 నామినేషన్లు దాఖలు అయినాయి.



### దామరచేడ్ పంచాయతీలో నామినేషన్ దాఖలు..

**హాజరైన పైలెట్ రోహిత్ రెడ్డి**

పంచాయతీ ఎన్నికల సందర్భంగా బషీరాబాద్ మండలం దామరచేడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి సతీమణి భారతి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పైలెట్ రోహిత్ రెడ్డి కూడా హాజరై ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా భారతి శ్రీనివాస్ రెడ్డి మరియు దామరచేడ్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పైలెట్ రోహిత్ రెడ్డి సహకారంతో గతంలో గ్రామంలో అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్న ఇంకా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. తనకు అవకాశం ఇస్తే గ్రామంలో నెలకొన్న సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధి పంజుగుల శ్రీశైల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.



## కంటి సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- **జిల్లా వైద్య అధికారి సాయినాథ్ రెడ్డి**

**వనపర్తి,నవంబర్ 27 (ప్రజాస్వరం):**

మధుమేహం వల్ల వచ్చే కంటి సమస్యలపై ప్రజలలో అవగాహన కల్పించాలని వనపర్తి జిల్లా వైద్యాధికారి సాయినాథ్ రెడ్డి సూచించారు. గురువారం జిల్లా కేంద్రం లోని వల్లభ నగర్ కాలనీలో జరుగుతున్న దృష్టి ఉచిత శిబిరాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు.ఈ కేంద్రములో రెటినోపతి స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నారు. స్క్రీనింగ్ పరీక్షలను వేగవంతం చేయాలని మధుమేహ వ్యాధిగ్రస్తులను కేంద్రానికి తీసుకువచ్చే బాధ్యత ఆశా కార్యకర్తలదని అన్నారు.

### ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ఎన్నికల
## కమిషన్ నిబంధనలు పాటించాలి



- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 27(ప్రజాస్వరం):**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రచార పోస్టర్లు, కరపత్రాల ముద్రణలో ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రింటింగ్ ప్రెస్ యజమానులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో ఎన్నికల ప్రవర్తన నియమావళిపై సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా కరపత్రాలు, పోస్టర్ల ముద్రణలో ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రచార సామాగ్రి అయిన పోస్టర్లు, కరపత్రాల్లో కులం, మతపరమైన అంశాలను ప్రస్తావించరాదని, అదేవిధంగా వ్యక్తిగత విమర్శలు లేకుండా చూసుకోవాలని సూచించారు. పబ్లిషర్ నుండి ఫారం ఎ లో డిక్లరేషన్ తీసుకోవాలని, ఫారం ఎ, బి తో పాటు ముద్రించిన 2 కర పత్రాలను జతపరచి కలెక్టరేట్ కు పంపించాలని సూచించారు. ముద్రించిన కరపత్రం లేదా గోడ పత్రిక పై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా ఖచ్చితంగా పేర్కొనాలని, అంతేకాకుండా పబ్లిషర్ పేరు ఫోన్ నెంబర్ ముద్రించాలన్నారు. ఎన్ని పేజీలు ముద్రించారు, అందుకు తీసుకున్న పైకం ఎంత అనే వివరాలు ఫారం బి లో చూపెట్టాలని సూచించారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీ తారాం,సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్,ప్రింటింగ్ ప్రెస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



## కన్వేన్స్ డ్రైవర్ ల జీతాల వెంటనే చెల్లించాలి

- **కాంట్రాక్ట్ డ్రైవర్ జీతాలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న- ఓనర్లు**

**గోదావరిఖని నవంబర్ 27(ప్రజాస్వరం):**



కొత్తగూడెం వీకే గని వద్ద పనిచేస్తున్న ప్రైవేటు కన్వెన్స్ డ్రైవర్లకు సంబంధించి వారి జీతాలను ఏడో నెల 27వ తేదీన కాంటాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో డ్రైవర్స్ జీతాలు పెంచడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కొంతమంది వాహన ఓనర్స్ కన్వెన్స్ డ్రైవర్లు మాట్లాడుకొని ఒప్పందం చేసుకున్న వేతనాలు ఇవ్వడం జరుగుతుంది ఈ క్రమంలో కొంత మంది ఓనర్స్ మాత్రం డ్రైవర్స్ కి ఒప్పందం చేసుకున్న జీతం ఇవ్వడం లేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు డ్రైవర్లు అంతేకాకుండా డ్రైవర్లను ఉద్యోగంలో నుంచి తీసేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున ఈరోజు ఇచ్చిన టువంటి వినతి పత్రంలో పూర్తిగా వివరంగ దానికి సంబంధించిన చట్టాలు సెక్షన్ల విధంగా సమస్య పరిష్కారం చేయాలని గని మేనేజర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. వెంటనే అధికారులు ఓనర్లతో చర్చలు జరిపి ఒప్పందం చేసుకున్న విధంగా జీతాలు ఇవ్వాలని కోరుకుంటున్నాను ఈ సమస్య పైన స్పందించకపోతే కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం తరఫున అవసరమైతే కోర్టుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని విజ్ఞప్తి చేశారు వెంటనే స్పందించి మేనేజర్ మురళి ఈ సమస్యని అతి త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ మేడిపల్లి కరుణాకర్ భాష బోయిన రవికుమార్ పాల్గొన్నారు.

### మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో
# చెరువుల కబ్జాలపై 'హైడ్రా'కు ఫిర్యాదు

- **ఈనెల 21, 22 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో పర్యటించిన కవిత**
- **చెరువుల కబ్జాపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు**

**రంగారెడ్డి నవంబర్ 27(ప్రజాస్వరం):**



రంగారెడ్డి జిల్లాలో చెరువులు, కుంటల కబ్జాల పై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హైడ్రాకు ఫిర్యాదు చేయడం ఇందుకు బలాన్ని చేకూరుస్తున్నాయి. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు 'జనం బాట' పేరుతో క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్న ఆమె 21, 22 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో పర్యటించారు. మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ హయాంలో జరిగిన చెరువులు, కుంటల కబ్జాలపై మాట్లాడారు. ఎమ్మెల్యే అనుచరులు పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని ఈ సందర్భంగా ఆరోపణలు చేశారు.

'తెలంగాణ జాగృతి' నేతలు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని ఆయన కార్యాలయంలో కలిసి నీటి వనరుల కబ్జాలపై విచారణ జరపాలంటూ కవిత లెటర్ ప్యాడ్ తోనే ఫిర్యాదు చేశారు

**హైడ్రాకు ఫిర్యాదు**

రంగారెడ్డి జిల్లాలో ఔటర్ రింగ్ రోడ్డుకు చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో చెరువులు, కుంటలు పెద్ద ఎత్తున ఆక్రమణకు గురయ్యాయని 'తెలంగాణ జాగృతి' రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండు రంగారెడ్డి ఆరోపించారు. అక్రమాలపై 'తెలంగాణ జాగృతి' రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్, సీహెచ్ విష్ణుమూర్తి. బాబురావుతో కలిసి ఈ నెల 24న హైడ్రాకు కప్పాటి పాండురంగారెడ్డి ఫిర్యాదు చేశారు. రాజకీయ నాయకుల అనుచరగణం చెరు వులు, కుంటలు, కాల్వల కబ్జాకు పాల్పడిందని, ఎన్వోసీలు ఇచ్చి ఇరి గేషన్ శాఖ అధికారులు అక్రమాల కు సహకరించారని ఆరోపించారు. చెరువులను ప్లాట్లు చేశారన్నారు.*

: ఇటీవల బీఆర్ఎస్ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడు తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపైనా 'ఫోకస్' పెట్టారా?. అంటే అవుననే సమాధానమే వస్తున్నది. రంగారెడ్డి జిల్లాలో జరిగిన చెరువులు, కుంటల కబ్జాలపై తాజాగా.. హైడ్రాకు ఫిర్యాదు చేయడం ఇందుకు బలాన్ని చేకూరుస్తున్నాయి. ప్రజా సమస్యలు తె లుసుకునేందుకు 'జనం బాట' పేరుతో క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్న ఆమె.. ఈ నెల 21, 22వ తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మహేశ్వరం, రాజేంద్ర నగర్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ హయాంలో జరిగిన చెరువులు, కుంటల కబ్జాలపై మాట్లాడారు. ఎమ్మెల్యే అనుచరులు పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని ఈ సందర్భంగా ఆరోపణలు చేశారు. అంతేకాదు. 'తెలంగాణ జాగృతి' నేతలు హైడ్రా కమిషనర్ రంగనాథ్ను ఆయన కార్యాలయంలో కలిసి నీటి వనరుల కబ్జాలపై విచారణ జరపాలంటూ కవిత లెటర్ ప్యాడ్ తోనే ఫిర్యాదు చేశారు. ఇది రాజకీయ వర్గా ల్లో చర్చనీయాంశం అవుతున్నది. కేసీఆర్ కు అవినీతి మరకలు అంటడా నికి హరీశ్ రావు, సంతోష్ రావులే ముఖ్య కారణమని కవిత గతంలో తీవ్ర స్థాయిలో విమర్శించారు. 'జనం బాట' లో వివిధ ప్రాంతాల్లో పర్యటించినప్పు డు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతోపాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపైనా ఆరోపణలు చేస్తూ వస్తు న్నారు. ఇటీవల బీఆర్ఎస్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై కూడా ఘాటుగా విమర్శలు చేశారు. అయితే విమర్శలే కాకుండా గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపైనా కవిత ఫోకస్ చేస్తున్నట్లు ప్రస్తుతం హైడ్రాకు చేసిన ఫిర్యాదును బట్టి తెలుస్తోంది. రానున్న రోజుల్లో కవిత ఇదే దూకుడును ప్రదర్శిస్తుందా? అన్నది చర్చనీయాంశంగా మారింది. మహేశ్వరం, రాజేంద్ర నగర్ నియోజకవర్గాల్లో జరిగిన అక్రమాలపై ఫిర్యాదు చేయడంతో.. నెక్స్ట్ ఎవరు? అన్నదానిపై కూడా పొలిటికల్ సర్కిల్

**ఫిర్యాదులోని అంశాలు..**

మహేశ్వరం నియోజకవర్గంలోని సర్దార్ నగర్ మంఖాల్ గ్రామాల మధ్య ఉన్న తుమ్మల చెరువు నామరూపాలు లేకుండా పోయింది. ఎనిమిది ఎకరాల ఈ చెరువును కొందరు వ్యక్తులు ఆక్రమించి విల్లాలు నిర్మించి అమ్ము కొని సొమ్ము చేసుకుంటున్నారు.

మీర్ పేట్, బడంగ్ పేట్ కార్పోరేషన్ ల పరిధిలోని జిల్లెల గూడ చందన చెరువు 38 ఎకరాల్లో విస్తరించి ఉం డగా.. అందులో 20 ఎకరాలు కబ్జా అయ్యాయి. మంత్రాల చెరువు విస్తీర్ణం 35 ఎకరాలు కాగా.. 10 ఎకరాలకు పైగా కబ్జా అయింది. 25 ఎకరాల విస్తీర్ణంలో ఉండాల్సిన తాళ్ల చెరువు వందశాతం కబ్జా అయిందని స్థానికులు చెబుతున్నారు. మీర్ పేట్ చెరువు విస్తీ ర్ణం 40 ఎకరాలు కాగా.. అందులో 10 ఎకరాల భూమి కబ్జా అయింది. అల్మాస్ గూడ కోమటికుంట చెరువు విస్తీర్ణం 40 ఎకరాల వరకు ఉండ గా.. అందులో కేవలం 8 ఎకరాలు మాత్రమే మిగిలింది.

10 ఎకరాల విస్తీర్ణంలో ఉండాల్సిన ఎర్ర కుంట చెరు వులో 4 ఎకరాలు మాత్రమే మిగిలాయి. రాంపల్లి గ్రామంలోని ఊర చెరువు సర్వే నెంబర్ 12లో 12 ఎకరాలు కబ్జాకు గురైనట్లు స్థానికులు చెబుతున్నారు. కాటేదాన్ పిల్లర్ నెంబర్ 302 వద్ద ఉన్న సర్వే నెంబర్ 115లో ఉన్న సిలాన్ చెరువులో మూడెకరాల 26 గుంటలు కబ్జాకు గురైంది. సూరమ్మ కుంట అగ్రికల్చర్ కాలేజ్ గేట్ ఎదురుగా ఉన్న సర్వే నెంబర్ 40లో ఆరు ఎకరాలు కబ్జాకు పాల్పడ్డారు. బాబుల్ రెడ్డి నగర్ లోని నర్సాబావి కుంట సర్వే నెంబరు 48లో 110 ఎకరాలు కబ్జాకు గురైంది.

**ఇక్కడి పోచమ్మకుంట చెరువు సైతం దాదాపు కబ్జా అయింది.**

-బాలాపూర్ మండలం మీర్ పేట్ కార్పొరేషన్ జిల్లెల గూడ గ్రామం సుందర చెరువు సర్వే నెంబర్ 155/1, 155/2 భూ విస్తీర్ణం 32 ఎకరాల 5గుంటలు ఉంది. 155/1 సర్వే నెంబర్ లో కార్పొరేటర్ కుమారుడు ఒక ఎకరాకు సంబంధించి దొంగ ప్రొసీడింగ్ సృష్టించి తహశీల్దార్ తో పాస్ బుక్కులు పొందారు. 155/2 సర్వే నెంబరులో భూమి చెరువు శిఖంలో ఉంది. అలా .. 3 96, 97, 98, 99 శిఖం పట్టాలో మూడు ఎకరాలను కబ్జా చేసి ఫంక్షన్ హాల్ పార్కింగ్ కోసం వాడుకుంటున్నారు.

**రాజేంద్ర నగర్ నియోజకవర్గం శివ**

## జీవీఎంసీ నుంచి అనుమతులు తీసుకోకుండానే ఒక కమర్షియల్ నిర్మాణం.

**వేపగుంట,నవంబర్ 27(ప్రజాస్వరం):**



జీవీఎంసీ జోన్ 8, సచివాలయం 1086530, వార్డ్ 98 పరిధిలో ఉన్న అడవివరం వద్ద ఈ నిర్మాణం జరుగుతోంది. స్థానిక సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ చందు సహకారంతోనే అనుమతులు తీసుకోకుండా నిర్మాణపు పనులు ప్రారంభించారు. జోన్ ఏ సి పి, టీ పి ఓ లకు తెలిసే నిర్మాణం జరుగుతున్నదని, ఇవ్వాల్సిన వాటా ఇచ్చేసారని తెలిసింది. ఈ వ్యవహారాన్ని అంతా ప్లానింగ్ సెక్రటరీ చందు చక్కబెడుతున్నాడని స్థానికంగా ఆరోపణలు వినబడుతున్నాయి. కమర్షియల్ నిర్మాణానికి అనుమతులు తీసుకోకుండా నిర్మించడం ద్వారా జీవీఎంసీ కి రావలసిన ఆదాయానికి గండిపడినట్లే. టౌన్ ప్లానింగ్ అధికారులు తమ స్వార్థం కోసం ఇటువంటి నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ప్రధానంగా సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ ల ద్వారా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని వీటిని అరికట్టాల్సిన బాధ్యత జీవీఎంసీ ఉన్నతాధికారులపై ఉన్నదనీ స్థానికులు గుర్తుచేస్తున్నారు.

## స్ట్రీట్ కాజ్ వి జె ఐ టి ఆధ్వర్యంలో అమ్మాయిలకు స్వీయ రక్షణ శిక్షణ

**షాదాద్ నవంబర్ 27(ప్రజాస్వరం):**

షాబాద్ మండలం, తాళపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రాజెక్ట్ వీరాంగన,మరియు ప్రాజెక్ట్ వనం మిత్ర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. వి జె ఐ టి నుండి వచ్చిన బృందం అమ్మాయిలకు స్వీయ రక్షణ సెషన్, సోషల్ మీడియా పట్ల జాగ్రత్త ఉండడం, వ్యక్తిగత అంశాలకు సంబంధించిన మోటివేషన్ సెషన్ నిర్వహించడంతో పాటు చెట్లను నాటడం కూడా నేర్పించడం జరిగింది. విద్యా జ్యోతి ప్రిన్సిపల్ శ్రీమతి డా.ఎ.సృజన, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్,శ్రీ ఆర్. వెంకట చల్లం మార్గదర్శకత్వంలో స్ట్రీట్ కాస్ వి.జె.ఐ.టి మెంటార్ సాత్విక గారి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.శఇందులో డివిజనల్ ప్రెసిడెంట్ భానుప్రసన్న, ఏ పి మరియు హెచ్ ఆర్ చైతన్య,పి ఆర్, మరియు లాజిస్టిక్స్ అజయ్, డాక్యుమెంటేషన్ హెడ్ మరియు ట్రెజరర్ శిల్పా, ఎ ఆర్ ప్రశాంత్, డిజిటల్ హెడ్ జీవన్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.




## నూతన గృహప్రవేశం వేడుకలు పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి కార్పొరేషన్ కళింగ వైశ్య డైరెక్టర్ కోరాడ శ్రీనివాసరావు

**విశాఖపట్నం,నవంబర్ 27(ప్రజాస్వరం):**


విశాఖపట్నం ఎంవీపీ కాలనీ లో గ్రేటర్ విశాఖ యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు లాడి సురేష్ నూతన గృహప్రవేశం వేడుకలు నిర్వహించారు. ఈ గృహ ప్రవేశ వేడుకలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కళింగ వైశ్య బిసి కార్పొరేషన్ డైరెక్టర్ మరియు రాష్ట్ర కళింగ వైశ్య ప్రధాన కార్యదర్శి కోరాడ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ వైశ్య బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ తంగుడు సంతోష్, గ్రేటర్ విశాఖ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోరాడ రామకృష్ణ, ట్రెజరర్ జామీ రాజేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ కె. గురు చరణ్ , మీడియా కోఆర్డినేటర్ పొట్నూరు గణేష్,సాగర్ నగర్ సంఘం సెక్రటరీ పొట్నూరు బాబురావు,గుడ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కందుల బద్రీనాథ్ పుట్టినరోజు వేడుకలు

- **అరుణాచలం లింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు**
- **ఆలయానికి వెండి శఠగోపం, పంచ పాత్ర,ఉద్దరిణి, పళ్లెం బహుకరణ**

**అల్లిపురం,నవంబర్ 27(ప్రజాస్వరం):**



విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందులనాగరాజుకుమారుడుకందులబద్రీనాథ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరెళ్ల కోనేరు ప్రాంతంలో గల అరుణాచల లింగేశ్వర శివాలయంలో బద్రీనాథ్, సుప్రియ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయానికి శఠగోపం,, ఉద్దరిణి, పళ్లెం బహూకరించారు. ఈ సందర్భంగా పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కందుల నాగరాజు, కందుల కేదార్నాథ్, స్వాతి దంపతులు,కుటుంబ సభ్యులు,కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.



## టిఇ పోల్ మొబైల్ యాప్ ద్వారా కావలసిన ఎన్నికల సమాచారాన్ని పొందవచ్చు

- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, నవంబర్ 27(ప్రజా స్వరం ):**



టిఇ పోల్ మొబైల్ యాప్ ద్వారా కావలసిన ఎన్నికల సమాచారాన్ని పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మొబైల్ యాప్ ద్వారా ఓటర్ యొక్క ఓటర్ స్లిప్ ను పొందవచ్చునని ఆయన తెలిపారు. పోలింగ్ స్టేషన్ల వివరాలను కూడా యాప్ ద్వారా తెలుసుకోవచ్చునని అదేవిధంగా ఎన్నికలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదును కూడా యాప్ ద్వారా తెలియచేయవచ్చునని కలెక్టర్ తెలిపారు.



## మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌లకు సన్మానం : చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**దుబ్బాక , నవంబర్ 27 (ప్రజాస్వరం) :**

దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గురువారం హైదరాబాద్‌లో తమ స్వగృహంలో ఘనంగా మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌ల ను సత్కరించారు. ఈ సందర్భంగా తొగుట చెరుకు విజయ్ రెడ్డి (అమర్), దుబ్బాక కొంగరి రవి, చేగుంట తాడెం వెంగళరావు, అక్బర్ పేట భూంపల్లి-మిరుదొడ్డి మండలం బొమ్మెర సంయుక్త (W/o శ్రీధర్ గుప్తా) ఈ నియామకాలపై శాలువాలతో సన్మానం పొందారు.చెరుకు శ్రీనివాస్ రెడ్డి సేవా భావం మరియు అభివృద్ధి పట్ల వారి కట్టుబాటును ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరి కమలాకర్ (జిల్లా కార్యదర్శి), పాతూరి వెంకటస్వామి గౌడ్ (దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు), సోలిపేట ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ అనసూయ ప్రతాప్, పోగుల రాజిరెడ్డి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.




## పోలీస్ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

- **చెన్గోముల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

**వికారాబాద్, నవంబర్ 27(ప్రజా స్వరం):**

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా గురు వారం వికారాబాద్ జిల్లా, చెన్గోముల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ పర్యటన లో భాగంగా, ఎస్పీ గారు ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణను, సిబ్బంది విధుల నిర్వహణను, రికార్డుల నిర్వహణను, అలాగే పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, లాకప్ గదుల వంటి వివిధ విభాగాలను పరిశీలించారు. స్టేషన్ చరిత్ర, పరిధికి సంబంధించిన వివరాలను, గతంలో, ఇప్పటి వరకు నమోదైన మొత్తం కేసుల సంఖ్యను, ప్రస్తుతం విచారణలో ఉన్న మరియు పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి గురించి స్టేషన్ అధికారిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వారితో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో సానుభూతితో వ్యవహరించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కేసుల విచారణలో నాణ్యత పాటించి, నిందితులకు శిక్ష పడే విధంగా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో , ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, మహిళలు మరియు బాలికలకు సంబంధించిన కేసులు, ఇతర గ్రేవ్ కేసులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. ఆస్తి సంబంధిత నేరాలైన దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని శ్రీమతి స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించి పెట్టుకోవాలని తెలిపారు. సిబ్బంది తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, విధుల్లో క్రమశిక్షణతో పాటు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్గోముల్ ఎస్.ఐ. భరత్ కుమార్ రెడ్డి మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# మొదటి రోజే నామినేషన్ల రద్దీ

- **సర్పంచ్ 15, వార్డు సభ్యులకు 6 దాఖలు**
- **ప్రజాస్వామ్యానికి యువతే బలం**

**దౌల్తాబాద్ నవంబర్ 27( ప్రజాస్వరం):**



దౌల్తాబాద్ మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీల సాధారణ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజే భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. ప్రజాస్వామ్య పరంపరను బలపరుస్తూ సర్పంచ్ పదవికి 15 మంది, వార్డు సభ్యుల పదవులకు 6 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ప్రారంభదశ నుంచే అభ్యర్థుల ఉత్సాహం కనిపించడం, గ్రామీణ రాజకీయాల్లో పోటీ ఎంత హోరాహోరీగా ఉంటుందో సూచిస్తోంది.అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియను అధికారులు సజావుగా నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి, పారదర్శక పరిపాలన, సేవాభావం తమ లక్ష్యమని అభ్యర్థులు పేర్కొన్నారు. గ్రామస్థుల మద్దతు, ఆశీర్వాదాలతో ఎన్నికల్లో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అధికారులు, స్థానిక పెద్దలు ప్రజాస్వామ్యంలో ఓటు విలువను గుర్తుచేస్తూ, ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి, స్వచ్ఛ పరిపాలనలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని తెలిపారు. నూతన ఆలోచనలు, సరికొత్త దిశా నిర్దేశంతో గ్రామాల రూపురేఖలు మార్చగల శక్తి యువతలో ఉందని గుర్తు చేశారు.గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఓటరు తమ ఓటును బాధ్యతగా వినియోగించాలని, ఎన్నికల ప్రక్రియలో చురుకైన పాత్ర పోషించాలని అధికార యంత్రాంగం సూచించింది. మొదటి రోజే కనిపించిన నామినేషన్ల చురుకుదనం చూస్తే, ఈసారి పంచాయతీ ఎన్నికలు ఉత్సాహంగా, శాంతియుతంగా జరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.





## సమన్వయంతో పని చేస్తేనే అభ్యర్థుల విజయం తేలిక

**మెదక్ నవంబర్ 27 (ప్రజా స్వరం)**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రం మాయ గార్డెన్స్ లో మెదక్ నియోజకవర్గం లోని వివిధ మండలాలకు సంబంధించిన విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమం ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు అందేలా చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు. నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ను వివరించాలని సూచించారు. అభ్యర్థుల విజయమే గ్రామాల అభివృద్ధికి బలమైన పునాది అవుతుందన్నారు ప్రజల నమ్మకాన్ని గెలుచుకునేలా ప్రతి గ్రామంలో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.



# క్లీన్ స్వీప్ ఓటమిపై క్షమాపణలు చెప్పిన రిషబ్ పంత్

- **సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌లో భారత్ ఘోర పరాజయం**
- **టెస్ట్ సిరీస్ ను 0-2తో కోల్పోయిన టీమిండియా**
- **అభిమానుల అంచనాలను అందుకోలేకపోయామని క్షమాపణ చెప్పిన పంత్**
- **మంచి క్రికెట్ ఆడలేకపోయామని బహిరంగంగా అంగీకారం**
- **మరింత బలంగా పుంజుకుంటామని భారత జట్టు తరపున హామీ**

**న్యూ ఢిల్లీ, ప్రజాస్వరం**

సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో టీమిండియా ఘోర పరాజయంపై తాత్కాలిక సారథి, వికెట్ కీపర్‌బ్యాటర్ రిషభ్ పంత్ స్పందించాడు. తాము మంచి క్రికెట్ ఆడలేదని అంగీకరిస్తూ, అభిమానుల అంచనాలను అందుకోలేకపోయినందుకు క్షమాపణలు చెప్పాడు. కచ్చితంగా పుంజుకుని, మరింత బలంగా తిరిగివస్తామని హామీ ఇచ్చాడు. రెండు టెస్టుల సిరీస్‌ను భారత్ 0-2 తేడాతో కోల్పోయి క్లీన్ స్వీప్ కు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పంత్ ఇన్స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ పెట్టాడు. "గత రెండు వారాలుగా మేం సరైన ప్రదర్శన చేయలేదన్నది వాస్తవం. ఒక జట్టుగా, ఆటగాళ్లుగా మేం ఎప్పుడూ అత్యుత్తమంగా రాణించి కోట్లాది మంది భారతీయుల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనుకుంటాం. ఈసారి మీ అంచనాలను అందుకోలేకపోయినందుకు మమ్మల్ని క్షమించండి. క్రీడలు ఎన్నో పాఠాలు నేర్పుతాయి. మేం కష్టపడి, లోపాలను సరిదిద్దుకుని బలంగా పుంజుకుంటాం. మీ మద్దతుకు ధన్యవాదాలు" అని పంత్ పేర్కొన్నాడు. రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా గౌహతిలో జరిగిన రెండో టెస్టుకు దూరం కావడంతో, పంత్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. 2000 తర్వాత భారత గడ్డపై సౌతాఫ్రికాకు ఇది రెండో టెస్ట్ సిరీస్ విజయం. మ్యాచ్ అనంతరం పంత్ మాట్లాడుతూ, "ఈ ఫలితం తీవ్ర నిరాశపరిచింది. ప్రత్యర్థి జట్టు సిరీస్‌ను పూర్తిగా శాసించింది. ఒక జట్టుగా మేం అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయాం. అదే మా ఓటమికి కారణమైంది" అని ఓటమికి గల కారణాలను వివరించాడు.







## మొదటి విడత గ్రామ పంచాయతీ నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలి
- ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**ఖమ్మం,నవంబర్ 27(ప్రజాస్వరం):**

ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం నుండి మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ మొదలైంది. రఘునాథపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చింతగుర్తి, గణేశ్వరం, రఘునాథపాలెం గ్రామాల నామినేషన్లు స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. దాఖలు చేసే నామినేషన్ ప్రతాలను పరిశీలించారు. ఎన్నికల విధులు, బాధ్యతల పట్ల సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే ఎన్నికలకు సంబంధించి నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, ఏలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై పూర్తి భాద్యతతో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని 7 మండలాలలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో 192 సర్పంచ్, 1740 వార్డు సభ్యుల స్థానాలకు గురువారం నుండి ఈనెల 29 శనివారం వరకు ఉదయం గం.1030 నిమిషాల నుండి సాయంత్రం 5.00 గంటలకు వరకు కేటాయించిన కేంద్రాలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారని అన్నారు. మొదటి విడుతలో 3వేల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు ఎన్నికల సిబ్బందికి అందించాలని, ప్రతి గ్రామంలో ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు, సిబ్బంది, పోలీసు సుమారు 8వేల మంది నియామకం పూర్తి చేశామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందిస్తామని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ, ప్రచారాలు అనుమతి లేవని, ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురిచేసేందుకు అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కలెక్టర్ వెంట రఘునాథపాలెం మండల తహసీల్దారు శ్వేత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో డైరెక్టర్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం

**మక్తల్,నవంబర్.27(ప్రజాస్వరం):**

నారాయణపేట జిల్లా మక్తల్ మండలం ముసలయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ పెద్దలింగప్ప గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నేడు గ్రామానికి వెళ్లి పెద్ద లింగప్పను పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పారేవుల మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, పారేవుల మాజీ ఎంపీటీసీ ఆశిరెడ్డి, ముసలాయపల్లి బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ కురువ వెంకటప్ప, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎం.వెంకటేష్, అభిరామ్, వార్డు మెంబర్ సాకలి వెంకటేష్, కావాలి ఆంజనేయులు, మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ప్రజల భాగస్వామ్యంతోనే బాల్య వివాహాల నిర్మూలన

- సిడబ్ల్యూసీ చైర్పర్సన్ భారతరాణి
- ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా చూద్దాం
- జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేల్పుల విజేత

**ఖమ్మం,నవంబర్ 27 (ప్రజాస్వరం):**

ప్రజల భాగస్వామ్యంతో బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమవుతోందని, ఖమ్మం జిల్లాలో నేటి నుండి ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా చూద్దామని జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ గుంటుపల్లి భారతరాణి పిలుపునిచ్చారు. నవంబర్ 27 జాతీయ బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని స్థానిక గాంధీ చౌక్ నందు బాలికల జూనియర్ కళాశాలలో గురువారం వందరోజుల బాల్య వివాహ నిరోధక కార్యాచరణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ... బాల్య వివాహాల నిర్మూలన అనేది ప్రజల భాగస్వామ్యంతో కూడుకున్న అంశమని ప్రజలు, యువత, కౌమార బాలబాలికలు, అధికారులు ఇలా అందరి సమన్వయం, సమిష్టి కృషితో ప్రయత్నం చేస్తే 2030 లోపే బాల్య వివాహాలను మనం ఖమ్మం జిల్లాలో సమూలంగా నిర్మూలించవచ్చని పునరుద్ఘాటించారు. బాలికలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాతనే వివాహం గురించి ఆలోచించాలని బాలలకు సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, భేటీ పడావో బేటి బచావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల యొక్క విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల పట్ల నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాల్య వివాహాలు ఎవరైనా చేసినా, ప్రోత్సాహించినా చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాలల సమస్యల పరిష్కారానికి 'చైల్డ్ హెల్ప్ లైన్ 1098' కి ఫోన్ చేసి తెలపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ మాట్లాడుతూ.. ఆడపిల్లలు కౌమార దశలో వచ్చి మార్పుల పట్ల ఆందోళన పడకుండా అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో నివృత్తి చేసుకోవాలని రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకుంటూ చక్కని ఆరోగ్యంతో చదివి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తేవాలని తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో చదివే బాల బాలికలకు మత్తు పదార్థాలు, సామాజిక మాధ్యమాలు, చరవాణి వినియోగం పట్ల ప్రతి వారాంతంలో విషయాన్ని నిపుణులచే కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారిని సరైన మార్గంలో ఉండేలా చూస్తున్నామని తెలిపారు. యువత భవిష్యత్తు పట్ల సరైన అవగాహనతోటి చదువుకోవాలని, చెడు వ్యసనాలకు బానిసైతే జీవితం దుర్భరం అవుతుందని అన్నారు. ఎయిడ్ సంస్థ డైరెక్టర్ వాణి హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ.. తమ సంస్థ ద్వారా జిల్లాలో గత మూడేళ్లుగా బాల్యవివాహాల నిర్మూలన బాలలపై లైంగిక దాడి, బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణాలపై నిరంతరం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలకు పిల్లలకు అందరికీ అవగాహన కల్పిస్తూ 2030 లోపే బాల్యవివాహ రహిత జిల్లాగా ఖమ్మంను ప్రకటించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. అందుకు సహకరిస్తున్న జిల్లా స్థాయి అధికారులందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున డాక్టర్ డాక్టర్ బిందు శ్రీ హాజరై మాట్లాడుతూ.. చిన్న వయసులో బాల్య వివాహాలను చేయడం వలన బాలికలకు వచ్చే అనారోగ్య సమస్యలు, మానసిక, శారీరక ఇబ్బందులు, మాతా శిశు మరణాలు, రక్తహీనత, సుఖవ్యాధుల సంక్రమణం తదితర అంశాలపై వివరిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి బాలికలు తీసుకోవలసినటువంటి తగు జాగ్రత్తలపై సూచనలు చేశారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో విజేతలైన వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు బహుమతుల ప్రధానం, మెమొంటోలు సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే శిశు సంక్షేమ శాఖ ఉమెన్ హబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్లుల పోటీలలో విజేతలకు మెమొంటోలు సర్టిఫికెట్లను అతిథులు అందరి చేతులమీదుగా అందించడం జరిగింది. అనంతరం బాల్యవివాహాలను జరుపబోము, ప్రోత్సహించబోము అని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం నందు ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె. శ్రీనివాస్, డైరెక్టర్ పోపూరి వాణి, హరి ప్రసాద్ రావు, షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ సెల్ బాధ్యులు ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, ఆరోగ్యశాఖ బాధ్యులు డాక్టర్ బిందుశ్రీ, శారద దుర్గ సుబ్రమణ్యం, వుమన్ హబ్ బాధ్యులు సమిరీన్, నరేష్, భాస్కర్ రాందాస్, రవీందర్, రవిచంద్ర, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## డిప్యూటీ సీఎం.. రాష్ట్ర ఎంపీలతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరైన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి

- కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న పలు సమస్యలపై చర్చ
- డోర్నకల్- మిర్యాలగూడ ప్రత్యామ్నాయ రైల్వే లైన్ సహా.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అంశాలను ప్రస్తావించిన రామసహాయం

**ఖమ్మం,నవంబర్ 27 (ప్రజాస్వరం):**

హైదరాబాద్ కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న పలు అంశాలకు సంబంధించి గురువారం సాయంత్రం ప్రజా భవన్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు తెలంగాణ ఎంపీలతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి 9వ షెడ్యూల్లో సవరణ కోసం పార్లమెంట్ లో చర్చ తీసుకు రావలసిందిగా, ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రధానిని కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని, పార్లమెంట్ సమావేశాల సందర్భంగా.. తెలంగాణ ఎంపీలకు అవసరమైన సమాచారాన్ని నిమిషాల్లో అందించేందుకు ఢిల్లీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని, కేంద్రానికి సంబంధించి 12 శాఖలపై.. 47 అంశాలను గుర్తించినట్లు డిప్యూటీ సీఎం వివరించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అంశాలు ప్రస్తావించిన ఎంపీ రామసహాయం పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీదుగా వెళ్లనున్న డోర్నకల్ మిర్యాలగూడ రైల్వే అలైన్మెంట్ మార్చాలని, ప్రత్యామ్నాయంగా పాపటపల్లి, కురవి, మరిపెడ మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సమీక్ష సమావేశంలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గురుకులాల మంజూరు ప్రక్రియ జాప్యాన్ని పరిష్కరించాలని, ఇంకా ఉభయ జిల్లాల్లో జాతీయ రహదారుల సమస్య తీర్చాలని కేంద్ర మంత్రుల దృష్టికి గతంలో తీసుకెళ్లినట్లు వివరించారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ఆదాయ వ్యయలపై అవగాహన..

- నాబార్డ్ వారి ఆధ్వర్యంలో 5రోజులపాటు శిక్షణ.

**చిగురుమామిడి,నవంబర్ 27(ప్రజాస్వరం):**

జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో హుస్నాబాద్ లోని జన వికాస క్షేత్ర కార్యాలయంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లకు రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆడిట్, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ పైన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా పెద్దమ్మ తల్లి ఫిషరీస్ ఎఫ్ఈఓ, పొన్నగుట్ట మల్లికార్జున స్వామి డైరీ ఫ్ పిఓ వారికి రైతు ఉత్పత్తిదారుల వార్షిక ఆడిట్ హార్దిక నిర్వహణ పైన రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు రిసోర్స్ పర్సన్స్ ఇన్ విజయ్ కుమార్, నారదాశీశ్వర్, జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ సీఈవో పెండ్లి సంపత్ కుమార్ రైతు ఉత్పత్తిదారుల సంఘాల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్కు శిక్షణను ఇచ్చారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ఆదాయ వ్యాయలపైన అవగాహనతో పాటు బుక్ కీపింగ్, లెడ్జర్ నిర్వహణతో పాటు జవాబుదారి తనము పారదర్శకతను ఎపిఓలు పాటించినప్పుడు సుస్థిరాభివృద్ధి సాధిస్తాయని జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి తెలిపారు. ఇన్ టైంలో ఆడిట్ చేయించుకోవడం వాటికి సంబంధించిన బుక్ ఆఫ్ రికార్డ్స్ మెయింటెనెన్స్, ఓచర్ చెక్ ఇష్యూ రిజిస్టర్ వీటిని తప్పనిసరిగా మైంటైన్ చేయాలి ప్రతిదానికి కూడా బిల్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నగుట్ట మల్లికార్జున స్వామి డైరీ ఎపిఓ నుండి పదిమంది బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, పెద్దమ్మతల్లి ఫిషరీ సెక్యూరియోనుండి అయిదుగురు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, ఎపిఓల సీఈవోలు రమ్య మేఘన రాజు మొదలైన వారు పాల్గొన్నారు.







## కాప్రా సర్కిల్లో స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమం

**కాప్రా,నవంబర్ 27(ప్రజాస్వరం):**

జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ ఆదేశాల మేరకు పారిశుద్ధ్య విభాగం మెడికల్ ఆఫీసర్ డా. మధుసూదన్ రావు, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. కుషాయిగూడ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులతో ప్లకార్డులు, జెండాలతో ర్యాలీ నిర్వ హించగా, ఒమేగా మహిళా కళాశాల విద్యార్థినులకు, కుషాయిగూడ మార్కెట్ లో పూల, పండ్ల వ్యాపారులు మరియు చిరు వ్యాపారులకు శుభ్రతపై అవగాహన కల్పించారు. చెత్తను రోడ్లపై పడేయకూడదని, ప్లాస్టిక్ కవర్లు కాల్చడం వల్ల శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ ముప్పు ఉన్నట్టు అధికారులు వివరించారు. ప్లాస్టిక్ను నాలాల్లో పడేయడం వలన నీటి ప్రవాహం ఆగి డెంగ్యూ, మలేరియా, చికెన్గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశముందని తెలిపారు. 120 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ కవర్లను వాడిన వ్యాపారులపై పెనాల్టీలు విధిస్తామని స్పష్టం చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్కు బదులుగా జ్యూట్ బ్యాగులు, పేపర్ బ్యాగులు, స్టీల్ బాక్సులు, పింగాణి పాత్రలు వాడాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల జిహెచ్ఎంసిపై చెత్త నిర్వహణ భారం తగ్గుతుందని, పర్యావరణ రక్షణ అందరి బాధ్యతేనని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ జవాన్ రాజన్, ఎస్ఎఫ్ఏ లక్ష్మి, శిరీష, రాజ్కుమార్, వరలక్ష్మి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## యువనాయకుడు మౌర్య సింహ జన్మదినోత్సవం ఘనంగా IGM ఆధ్వర్యంలో భక్తి–భావాలతో ప్రత్యేక వేడుకలు

**గోపాలపట్నం,నవంబర్ 27 (ప్రజాస్వరం):**

పశ్చిమ నియోజకవర్గం 91వ వార్డులో ఇన్ గ్లోరీ మినిస్ట్రీస్ (IGM) ఆధ్వర్యంలో యువ నాయకుడు మౌర్య సింహ జన్మదినోత్సవ వేడుకలు గురువారం ఎంతో శోభాయమానంగా జరిగాయి. స్థానిక బెత్తసస్తా చర్చి ప్రాంగణం పూలతో, ఆకర్షణీయమైన అలంకరణలతో పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా క్రైస్తవ సంఘ కాపరులు, IGM పెద్దలు కలిసి మౌర్య సింహకి ప్రత్యేక ఆశీర్వాద ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చర్చి పెద్దల చేతులమీదుగా పుట్టినరోజు కేక్ కట్ చేయడం, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మౌర్య సింహ మాట్లాడుతూ "ఇలాంటి పవిత్ర స్థలంలో నా పుట్టినరోజును జరుపుకోవడం నా జీవితంలో ఎంతో విశేషమైన సందర్భం. మీ అందరి ఆశీర్వాదాలు, ప్రేమ నాకు మరింత సేవా స్ఫూర్తి నింపుతున్నాయి" అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు కుమార్, IGM పెద్దలు, స్థానిక క్రైస్తవ సంఘ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. మొత్తం కార్యక్రమం భక్తి-భావాలతో, ఆనందోత్సాహాలతో నిండిపోయి పుట్టినరోజు వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999